
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు  తెలుగు దినపత్రిక


వంటవారు కావలెను
ప్రకాశం జిల్లా పొదిలి పట్టణంలో
నూతనంగా ఏర్పాటు చేయనున్న టిఫిన్ మరియు మినీమీల్స్
హోటల్ నందు పని చేసేందుకు అనుభవం కలిగిన వంట వారు కావలెను.
కుటుంబంతో వచ్చి పని చేయవలెను. వసతి, భోజనం ఉచితం.
Contact : 9966665060

సంపుటి : 1 సంచిక : 260 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 1 ఆగస్టు 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 260 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 1 August 2024 PAGES : 8 PRICE : 5/-

# భారీగా డీఎస్పీల బదిలీ

- ఏపీలో 96 మంది డీఎస్పీల బదిలీ
- సగం మందికి పైగా పోలీస్ హెడ్‌క్వార్టర్‌లో రిపోర్టు చేసుకోవాలని ఆదేశాలు
- పెనుకొండ డీఎస్పీగా ఆర్ల శ్రీనివాసులు
- పులివెందుల డీఎస్పీగా బి.మురళీ
- ఉత్తర్వులు జారీ చేసిన డీజీపీ సీహెచ్ ద్వారకా తిరుమలరావు
- 57మంది డీఎస్పీలు హెడ్‌క్వార్టర్స్‌కు రిపోర్టు చేయాలని ఆదేశాలు

**అమరావతి:**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఏకంగా 96 మంది డీఎస్పీలను బదిలీ చేసింది. ఈ మేరకు డీజీపీ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా గత ఐదేళ్లపాటు అరాచకానికి పాల్పడ్డ వైసీపీతో అంటకాగిన పలువురు డీఎస్పీలకు ప్రభుత్వం పోస్టింగ్‌లు ఇవ్వలేదు. వారందరినీ డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని డీజీపీ ఆదేశించారు. కాగా ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడిన కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సుపరిపాలనపై దృష్టిసారించింది. అందులో భాగంగా అధికారుల స్థానచలనంపై దృష్టిసారించింది. అన్ని శాఖల్లో బదిలీలు చేపడుతున్న ప్రభుత్వం తాజాగా పోలీసు శాఖలో ఏకంగా 96 మంది డీఎస్పీలను బదిలీ చేసింది.

డీఎస్పీ చైతన్యకు నో పోస్టింగ్


కాగా గత వైసీపీ ప్రభుత్వంతో అంటకాగిన పలువురు డీఎస్పీలపై బదిలీ వేటు పడింది. తాడిపత్రి, రాజంపేటలో వైసీపీ కోసం పనిచేసిన డీఎస్పీ చైతన్యను బదిలీ చేశారు. డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించిన అధికారుల జాబితాలో ఆయన పేరుంది. తాడిపత్రిలో జేసీ ప్రభాకర రెడ్డి, ఆయన అనుచరులను డీఎస్పీ చైతన్య తీవ్రంగా వేధించిన విషయం తెలిసిందే. రాజంపేటకు బదిలీ అయినా సరే తాడిపత్రికి వచ్చి జేసీ ప్రభాకర్ రెడ్డి అనుచరులపై దాడి చేశారని చైతన్యపై అభియోగాలు ఉన్నాయి. రాజంపేటలో కూడా వైసీపీ కోసం డీఎస్పీ చైతన్య పని చేశారని, - మిగతా3లో



కులాంతర వివాహాలు చేసుకున్న వారు అందరి కులాలను ప్రశ్నిస్తున్నారు

- పార్లమెంట్‌లో కులాల ప్రస్తావన సరైంది కాదు
- రాహుల్ గాంధీని అవమానించేందుకే అనురాగ్ ఠాకూర్ మాట్లాడారు
- ఎంతోమంది సీనియర్ బీజేపీ నేతలు కులాంతర వివాహాలు చేసుకున్నారు
- కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే

# వైసీపీ ప్రభుత్వంలో ఇండస్ట్రీ దుర్వినియోగం



- పారిశ్రామికవేత్తల్లో నమ్మకం కలిగించాలి
- సచివాలయంలో సీఎం చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భేటీ
- పరిశ్రమలకు కేటాయించిన భూములు దుర్వినియోగం అయ్యాయి
- టీడీపీ హయాంలో రాష్ట్రానికి వచ్చిన పారిశ్రామికవేత్తలు 2019 తర్వాత వెనక్కి వెళ్లారు

**అమరావతి**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేడు రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. అటవీశాఖ అధికారులతో సమావేశం ముగిసిన తర్వాత పవన్... చంద్రబాబును కలిశారు. ఇరువురు పలు శాఖలకు సంబంధించిన అంశాలపై చర్చించారు. అంతకుముందు చంద్రబాబు... పరిశ్రమల శాఖపై సమీక్ష చేపట్టారు. ఈ సమీక్షలో మంత్రులు టీజీ భరత్, కొండపల్లి శ్రీనివాస్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పరిశ్రమల శాఖలో గత ఐదేళ్లుగా జరిగిన వ్యవహారాలపై చర్చించారు. 2014-19 మధ్య టీడీపీ హయాంలో రాష్ట్రానికి వచ్చిన పారిశ్రామికవేత్తలు 2019 తర్వాత వెనక్కి - మిగతా3లో



# జగన్‌కు దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలి

- మంగళగిరిలో మంత్రి పార్థసారథి ప్రెస్ మీట్
- విజన్ లేని వ్యక్తి వల్ల రాష్ట్రం అధోగతి పాలైందని విమర్శలు
- జగన్ అసెంబ్లీకి రాకుండా తప్పించుకుంటున్నారని వ్యాఖ్యలు

**అమరావతి**

జగన్ కు దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని... వారు ప్రజలకు చేసిన మేలు ఏంటో చెప్పాలని... అసెంబ్లీకి రాకుండా అబద్ధపు పత్రిక, టీవీ పెట్టుకుని గోబెల్స్ ప్రచారం చేయిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని మంత్రి కొలుసు పార్థసారథి హెచ్చరించారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి పార్థసారథి మాట్లాడారు. ప్రజల ఉపాధి పట్ల విజన్ లేని వ్యక్తి వలన రాష్ట్రం అధోగతి పాలైందని విమర్శించారు. నేడు అటువంటి రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని, చంద్రబాబు మీద నమ్మకంతో ఇతర రాష్ట్రాల వారు పెట్టుబడులు పెట్టడానికి చూస్తున్నారని వెల్లడించారు. అసెంబ్లీకి రాకుండా - మిగతా3లో

# ఏపీలో రూ.75,000 బీపీసీఎల్ పరిశ్రమ ఏర్పాటు

- పరిశ్రమల శాఖపై సమీక్ష నిర్వహించిన ఏపీ సీఎం చంద్రబాబు
- సమీక్ష అనంతరం మీడియాతో మాట్లాడిన పరిశ్రమల శాఖ మంత్రి భరత్
- బీపీసీఎల్ పరిశ్రమ ఎక్కడ ఏర్పాటు చేయాలనేది 90 రోజుల్లో నిర్ణయిస్తారని వెల్లడి
- సీబీఎన్ బ్రాండ్ తో ఉత్తమ పారిశ్రామిక విధానం అమలు చేస్తామని స్పష్టీకరణ



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశ్రమల శాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి టీజీ భరత్ కూడా పాల్గొన్నారు. సమీక్ష ముగిసిన అనంతరం టీజీ భరత్ మీడియాతో మాట్లాడారు. ఏపీకి రూ.75,000 కోట్లతో బీపీసీఎల్ పరిశ్రమ రాబోతోందని వెల్లడించారు. బీపీసీఎల్ పరిశ్రమను రాష్ట్రంలో ఎక్కడ ఏర్పాటు చేయాలనేది 90 రోజుల్లో నిర్ణయిస్తారని తెలిపారు. కృష్ణపట్నంలో బ్యాటరీ పరిశ్రమ ఏర్పాటుకు - మిగతా3లో



## ఏపీలో నూతన మద్యం విధానం అమలు..

- వైసీపీ ప్రభుత్వం లో మద్యం కుంభకోణం జరిగినట్లు గుర్తించిన కూటమి ప్రభుత్వం
- ఇప్పటికే లిక్కర్ పాలసీపై ఎక్సైజ్ శాఖ ప్రాథమిక ప్రతిపాదన
- అక్టోబర్ 1 నుంచి నూతన మద్యం విధానం అమల్లోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కసరత్తు
- నేడు అబ్కారి శాఖ ప్రతిపాదనలపై సమీక్ష నిర్వహించనున్న ముఖ్యమంత్రి

# షర్మిల ట్రాప్‌లో జగన్

- మాట్లాడిన ప్రతీసారి ప్రత్యేక హోదా విషయాన్ని ప్రస్తావిస్తూనే ఉన్నారు.
- హోదాని తన సొంతం కోసం వాడుకుంటున్నారని దుమ్మెత్తిపోశారామె
- అప్పుడే కాదు.. ఇప్పుడు అదే దూకుడు ప్రదర్శిస్తున్నారు
- ఇక షర్మిల మొదటి నుంచి ప్రత్యేక హోదా పల్లవిని ఎత్తుకున్నారు



**విజయవాడ**

కాంగ్రెస్ పగ్గాలు అందుకున్న వైఎస్ షర్మిల, మాట్లాడిన ప్రతీసారి ప్రత్యేక హోదా విషయాన్ని ప్రస్తావిస్తూనే ఉన్నారు. ఈ విషయంలో అప్పటి జగన్ ప్రభుత్వాన్ని తూర్పారబట్టారు. హోదాని తన సొంతం కోసం వాడుకుంటున్నారని దుమ్మెత్తిపోశారామె. అప్పుడే కాదు.. ఇప్పుడు అదే దూకుడు ప్రదర్శి స్తున్నారు. ఎక్స్ వేదికగా వైసీపీని తీవ్రస్థాయిలో దుమ్మెత్తిపోస్తున్నారు. వైసీపీ నేతలకు పోరాడటం చేత కాదని ఓపెన్‌గా చెబుతున్నారు. వైసీపీ నేతలకు మీడియా పాయింట్ ఎక్కువన్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే అధికార కూటమి కంటే.. వైసీపీని ఎక్కువగా దుయ్యబడుతున్నారు వైఎస్ షర్మిల. ఎందుకంటే జగన్ తీసుకున్న ప్రతీ నిర్ణయాన్ని ఎండగడుతున్నారు. ఇక షర్మిల మొదటి నుంచి ప్రత్యేక హోదా పల్లవిని - మిగతా3లో

# జగన్‌కు దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలి

-మొదటిపేజీ తరువాయి

తప్పించుకుంటున్న జగన్... ప్రభుత్వంపై అబద్ధపు బురదజల్లుతున్నారని, జగన్ కు దమ్ముంటే రాష్ట్రానికి ఏమి మేలు చేశారో చెప్పాలని సవాల్ విసిరారు. తాము విడుదల చేస్తున్న శ్వేత పత్రాలు తప్పు అని అసెంబ్లీకి వచ్చి నిరూపించాలని స్పష్టం చేశారు. "వ్యక్తిగత గొడవలు, గంజాయికి అలవాటు పడిన వారు చేసిన మారణకాండపై ఢిల్లీకి వెళ్లి వైసీపీ ధర్నాచేయడం సిగ్గుచేటు. వైసీపీ నేతలు చెప్పేవి వాస్తవాలు అయితే అసెంబ్లీలో చర్చించాలి... దాన్ని వైసీపీ పాంప్లెంట్ పత్రికలో ప్రచురించుకోవాలి. ముఖ్యమంత్రి సవాల్ విసిరితే ఆ సవాల్ ను స్వీకరించలేని దౌర్భాగ్య స్థితిలో వైసీపీ నేతలు ఉన్నారు. పత్రిక, టీవీ ఉందని అబద్ధాలు ప్రచారం చేయడం కరెక్ట్ కాదు. ఆరోగ్య శ్రీలో కూడా రూ.



1500 కోట్లు ప్రభుత్వం ఎగ్గొట్టిందని మాట్లాడుతున్నారు. వైసీపీ దుర్మార్గాలు, దుష్ఫలితాల ప్రభావమే ... రాష్ట్రంలో నేడు ఈ పరిస్థితికి కారణం. వైసీపీ పాలనలో ఆసుపత్రులకు చెల్లించాల్సిన పేమెంట్ చెల్లించకపోవడంతో ఆరోగ్య శ్రీ సేవలు నిలిపేస్తూ ఎన్నో సార్లు ఆయా ఆసుపత్రులు ధర్నాకు దిగాయి. వైసీపీ నేతలు చేసిన ఆర్థిక అవకతవకల మూలంగా... ఆఖరికి భోజనాలు సప్లై చేసే వారికి కూడా బిల్లులు ఇవ్వలేని దుస్థితి ఉంది. జగన్ పాలనలో ఎన్నోసార్లు ఆరోగ్య శ్రీ సేవలను కొనసాగించలేమని ఆసుపత్రులు చెప్పాయి. దీంతో ఎంతో మంది పేదలకు ఆరోగ్యం అందలేదు. అబద్దాలు ప్రచారం చేయడం మాని అసెంబ్లీకి వచ్చి వైసీపీ నేతలు చేసిన మేలు ఏదైనా ఉంటే చెప్పుకోవాలి. రాష్ట్ర ఇమేజ్ ను డ్యామేజ్ చేయడానికి అబద్ధాలు ప్రచారం చేస్తే మూల్యం చెల్లించుకుంటారు" అని మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు.

# ఏపీలో నూతన మద్యం విధానం అమలు

**అమరావతి:** ఏపీలో మద్యం కొత్త విధానంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సర్కార్ దృష్టి పెట్టింది. వైసీపీ ప్రభుత్వం లో మద్యం కుంభకోణం జరిగినట్లు గుర్తించిన కూటమి ప్రభుత్వం నూతన మద్యం విధానం అమలు చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే లిక్కర్ పాలసీపై ప్రాథమిక ప్రతిపాదనలను ఎక్సైజ్ శాఖ రూపొందించింది. అబ్కారి శాఖ ప్రతిపాదనలపై బుధవారం ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించనున్నారు. అక్టోబర్ 1 నుంచి నూతన మద్యం విధానం అమల్లోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం మద్యం విధానం సెప్టెంబర్ చివరి నాటికి ముగియనుంది. లిక్కర్ బాటిల్స్‌కు నకిలీ హోలోగ్రాం సీల్ విషయంపై కూడా సమావేశంలో చర్చించనున్నారు. కాగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం రెండు కీలక శాఖలపై సమీక్ష నిర్వహించబోతున్నారు. ఒకటి పరిశ్రమలు, రెండవది ఎక్సైజ్ శాఖలకు సంబంధించి సమీక్షించనున్నారు. పరిశ్రమల కు సంబంధించినంతవరకు పెట్టుబడులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మంత్రి అధికారులకు దిశ నిర్దేశం చేయనున్నారు.



గత ప్రభుత్వం అసంబద్ధ విధానం వల్ల ఏపీ నుంచి వెళ్లిపోయిన పరిశ్రమలను తిరిగి రప్పించే అంశంపై కూడా సీఎం చర్చించనున్నారు. పారిశ్రామిక వేత్తలతో త్వరలో సమావేశం ఏర్పాటు చేసే యోచనలో సీఎం చంద్రబాబు ఉన్నారు. ఈ సమీక్ష సమావేశం ఇవాళ మధ్యాహ్నం 12 గంలకు ప్రారంభం కానుంది. సాయంత్రం నాలుగు గంటలకు కొత్త ఎక్సైజ్ పాలసీ రూపకల్పనపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే నూతన ఎక్సైజ్ పాలసీ రూపొందించాలని నిర్ణయించిన నేపథ్యంలో దానికి సంబంధించిన పాలసీ ప్రతిపాదనలను ఆ శాఖ సిద్ధం చేసింది. అవన్నీ చంద్రబాబు ముందు ఉంచనుంది. అక్టోబర్ నాటికి మద్యం కొత్త పాలసీ రూపొందించే ప్రయత్నంలో భాగంగా ఈ సమావేశం ప్రాథమికంగా జరుగుతున్నట్లు భావించాల్సి ఉంటుంది. పాత విధానంలో ఉన్న లోపాలను సరి చేయడంతోపాటు ప్రైవేట్ మద్యం దుకాణాలకు పర్మిషన్లు ఇవ్వాలా..? వద్దా అనే అంశంపై చర్చ జరిగే అవకాశం ఉంది. మరోవైపు గత ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం, హోలోగ్రామ్ స్టిక్కర్ల స్కాంపై కూడా ఇవాళ సీఎం చంద్రబాబు చర్చించనున్నారు. ఇప్పటికే విజిలెన్స్ అధికారులు దీనికి సంబందించి పూర్వపరాలను పరిశీలిస్తున్న నేపథ్యంలో ఆ నివేదికలను తెప్పించుకుని ముఖ్యమంత్రి చర్చించే అవకాశముంది. మద్యం నియంత్రణకు సంబంధించి ప్రజల్లో అవగాహన కలిగించే కార్యక్రమాలు ఎక్కువగా చేపట్టాలని చంద్రబాబు ఈ సమీక్షలో నిర్ణయం తీసుకోనున్నారు.

# భారీగా డీఎస్పీల బదిలీ

-మొదటిపేజీ తరువాయి

తుళ్లూరు డీఎస్పీ అశోక్ కుమార్ గౌడ్ బదిలీ అయ్యారు. పోస్టింగ్ ఇవ్వకుండా డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

మరోవైపు తిరుమల తిరుపతి దేవస్థానం విజిలెన్స్ డీఎస్పీలను ప్రభుత్వం బదిలీ చేసింది. కుప్పం డీఎస్పీ శ్రీనాథ్‌ను ఇంటెలిజెన్స్‌కు బదిలీ చేశారు. ఈ రోజు రేపటిలో భారీగా డీఎస్పీలను ప్రభుత్వం బదిలీ చేయనుంది. వైసీపీతో అంట కాగిన వారికి పోస్టింగ్ ఇవ్వకూడదని నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. తాడిపత్రిలో పని చేసి టీడీపీ నేతలపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన చైతన్యపై జేసీ అనుచరులు 23 ప్రైవేటు కేసులు వేశారు. చైతన్యపై శాఖాపరమైన విచారణ జరపాలని టీడీపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు.

శ్రీనివాసరావు (కాశీబుగ్గ), కె.రమేష్ బాబు (సెంట్రల్ జోన్, రాజమండ్రి), ఎన్.బి.ఎం. మురళీకృష్ణ (నరసాపూర్), జి.శ్రీనివాసరావు (డీటీసీ, కృష్ణా), ఎం.కిషోర్ బాబు (ఏసీబీ),



కడాలి వెంకటేశ్వరరావు (దిశ, తూర్పు గోదావరి), జి.లక్ష్మయ్య (సీఐడీ), ఆర్‌జీ జయసూర్య (భీమవరం), కె.దామోదరరావు (సెంట్రల్ విజయవాడ), యం.రాజారావ్ (నార్త్, విజయవాడ), బీవీఎస్ నాగేశ్వరరావు (ఏసీబీ), వి.వి.నాయుడు (ట్రాఫిక్, విజయవాడ), బి.జనార్ధన్ రావు (తెనాలి), బి.పార్థసారధి (కుప్పం), కె.ప్రకాశ్ బాబు (రాజంపేట), పి.మల్లికార్జున రావు (దిశ, విజయవాడ), బి.ప్రసాద్ (దిశ, పల్నాడు), బి.లక్ష్మినారాయణ (దర్శి), ఆర్ల శ్రీనివాసులు (పెనుకొండ)ను డీఎస్పీలుగా నియమించారు. అదేవిధంగా కె.రవి మనోహర చారి (సీఐడీ), పి.శ్రీనివాసులు (డోన్), పి.రామకృష్ణాచారి (ట్రాఫిక్, తిరుపతి), డి.శ్రావన్ కుమార్ (ఏలూరు), ధర్బార్ కొండయ్య నాయుడు (మదనపల్లి), జి.హుస్సేన్ పీరా (జమ్ములమడుగు), బుక్కే మురళీ (పులివెందుల), యం.భక్తవత్సలం (ప్రొద్దుటూరు), కె.రవికుమార్ (ఆళ్లగడ్డ), కె.శ్రీనివాస చారి (దిశ, కర్నూలు), జె.బాబు ప్రసాద్ (కర్నూలు), ఆర్.రాంమాజి నాయక్ (ఆత్మకూరు), ఎ.శ్రీనివాసరావు (ఎస్బీ, నెల్లూరు), ఎస్ఆర్ హర్షిత (డీఎస్ఆర్‌పీ, తిరుపతి), వల్లూరి శ్రీనివాసరావు (సీఐడీ)ను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

# కడప కేడర్‌కు భారీ ఆశలు

**కడప :** ఐదేళ్ల జగన్ పాలనలో కడప జిల్లాలో టీడీపీ కేడర్ కుదేలైంది. చంద్రబాబు అరెస్టుతో టీడీపీ శ్రేణుల్లో కసి వచ్చింది. చంద్రబాబు రిలీజ్ అయ్యే వరకు కడప జిల్లా వ్యాప్తంగా ప్రధాన కేంద్రాల్లో రోజూ నిరసనలు తెలిపారు. వైసీపీ వారి దాడులను తట్టుకుని పార్టీ కోసం కష్టపడ్డారు. ఇలా కష్టపడ్డ వారంతా ఇప్పుడు నామినేటెడ్ పోస్టులపై ఆశలు పెంచుకున్నారు.కడప జిల్లాలో జిల్లాలో పది అసెంబ్లీ స్థానాలకు గాను టీడీపీ ఏడు చోట్ల గెలుపొందింది. వైసీపీ స్థాపన నుంచి ఆ పార్టీకి కంచుకోటగా మారిన జగన్ సొంత జిల్లాలో టీడీపీ పాగా వేయగలిగింది. మిగిలిన జిల్లా సంగతి ఎలా ఉన్నా జగన్ సొంత జిల్లాలో టీడీపీ ఘన విజయం సాధించడం. ఇక పులివెందులలో కూడా జగన్ మెజార్టీని సమానికి సగం తగ్గించడం మామూలు విషయం కాదంటు న్నారు. ఆ విజయం కోసం జిల్లా టీడీపీ నేతలు అహర్నిశలు కృషి చేశారు. కొందరు టికెట్ ఆశించి కష్టపడ్డారు. సమీకరణల నేపథ్యంలో వారికి టికెట్ ఇవ్వకుండా వేరేవారికి ఇచ్చారు. టికెట్ ఆశించి భంగపడ్డవారు కూడా పార్టీ విజయానికి కష్టపడ్డారు.కడపలో టీడీపీ ఇన్చార్జిగా అమీరాబాబు కొనసాగారు. పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన కడప ఎమ్మెల్యే టికెట్ ఆశించారు. అలాగే అలంఖాన్‌పల్లెకు చెందిన లక్ష్మీరెడ్డి కుటుంబం కూడా టికెట్ ఆశించింది. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 50 డివి జన్లకు గాను ఒకేఒక్క డివిజన్లో టీడీపీ గెలుపొందింది. ఆ ఒక్కటీ అలంఖాన్ పల్లె లక్ష్మీరెడ్డి కుటుంబం వారిదే కావడం గమనార్హం. దీంతో కడప టికెట్ రేసులో లక్ష్మీరెడ్డి కోడలు, 19వ డివిజన్ కార్పొరేట్ ఉమాదేవి పేరు బలంగా వినిపించింది.అనూహ్యంగా టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్ శ్రీనివాసరెడ్డి సతీమణి మాధవి తెరపైకి వచ్చారు. లక్ష్మి రెడ్డి, కోడలు ఉమాదేవి టికెట్ కోసం అప్పట్లో లోకేశ్ ను కూడా కలిశారు. న్యాయం చేస్తామంటూ అప్పట్లో లోకేశ్, చంద్రబాబు వారికి హామీ ఇచ్చారంటారు. అమీరాబాబు కూడా కడపలో టీడీపీ జెండా పాతడానికి తనవంతు కృషి చేశారు. అలా పార్టీ కోసం కష్టపడిన వారంతా వైసీపీ దాడులకు ఎదురొడ్డి నిలిచి తమ ఆస్తులు కూడా పోగొట్టుకున్నట్లు చెబుతారు. ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం రావడంతో ఎలా గైనా న్యాయం చేస్తారని వారంతా నమ్మకంతో కనిపిస్తున్నారు.టీడీపీ ఆవిర్భావం నుంచి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి పార్టీలో ఉన్నారు. టీడీపీ నిర్వహించే మహానాడు, ఎన్టీఆర్ జయంతి, వర్ధంతి వేడుకలతో పాటు పార్టీ కార్యక్రమాల్లో ఆయన చురుగ్గా పాల్గొంటూ ఉంటారు. జగన్ జిల్లాలో ఎన్ని ప్రతిపబంధకాలు ఎదురైనా పార్టీ మారకుండా టీడీపీనే అంటిపెట్టుకుని ఉన్నారు. ప్రస్తుతం ఆయన నామినేటెడ్ పదవిపై ఆశ పెట్టుకుని ఉన్నారు. వారితో పాటు నగర అధ్యక్షుడు శివకొండారెడ్డి సైతం పదవి ఆశిస్తున్నారు. ఎన్నికల్లో ఆయన ఏరియాలో అన్ని పోలింగ్ బూతుల్లో టీడీపీకి అధిక్యత వచ్చింది. దీంతో. తనకు ఏదో ఒక పదవి వస్తుందని ఆయన నమ్ముతున్నారట.మరో వైపు బలిజ కోటాలో తనకు ఏదైనా పదవి వస్తుందని హరిప్రసాద్ అనే నాయకుడు భావిస్తున్నారం టారట. ఇంకా పలువురు ఆశ పడుతున్నారట. బద్వేలులో కూటమి ఆభ్యర్థిగా బీజేపీ పోటీ చేసి ఓడింది. ఇప్పుడు అక్కడ పదవుల పంపిణీ చాలా కీలకంగా మారిందంటున్నారు. గతంలో వైసీపీలో ఉన్న నేతలే ఇప్పుడు మళ్లీ కూటమి పార్టీల్లో దీంతో మొదటి నుంచి పార్టీని అంటిపెట్టుకుని ఉన్న తమకు అన్యాయం జరుగుతుందేమో అని టీడీపీ నేతలు ఆందోళన చెందుతున్నారట. ఇక మైదుకూరులో పుట్టా సుధాకర్ యాదవ్ గెలుపుకోసం కుటమి శ్రేణులు కష్టపడ్యాయి. ఇప్పుడు పదవులపై మూడు పార్టీల్లో చాలా మంది నేతలు ఆశలు పెట్టుకున్నారు.ప్రొద్దుటూరులో ప్రస్తుత ఎమ్మెల్యే పరదరాజులరెడ్డితో పాటు మాజీ ఇన్చార్జి ప్రవీణ్ కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి మరో టీడీపీ నేత సురేశ్‌నాయుడు టికెట్ ఆశించారు. వైసీపీ తప్పుడు కేసులు నమోదు చేయడంతో అప్పట్లో ప్రవీణ్ కుమార్‌రెడ్డి రెండుసార్లు జైలుకు వెళ్లి వచ్చారు. ఇక్కడ నామినేటెడ్ పదవుల సీజన్ మొదలవ్వడంతో ప్రవీణ్ కుమార్‌రెడ్డి, లింగారెడ్డి, సురేష్ నాయుడు, మాజీ ఎమ్మెల్సీ పుల్లయ్య, ముక్తియార్ పాటు మరికొందరు పదవులపై ఆశలు పెట్టుకున్నారు. ఇక జమ్మలమడుగులో బీజేపీ నుంచి ఆదినారాయణరెడ్డి గెలుపొంచారు.పదవుల పంపిణీలో టీడీపీ ఎమ్మెల్యేలు ఉన్న చోట ఆ పార్టీకి 60 శాతం, జనసేనకు 30 శాతం, 10 శాతం బీజేపీకి ఇచ్చేలా రాష్ట్రస్థాయిలో నిర్ణయం జరిగిందంటున్నారు. జనసేన ఎమ్మెల్యే ఉన్న చోట ఆపార్టీకి 60 శాతం, టీడీపీకి 30, బీజేపీ 10 శాతం, బీజేపీ ఉన్న చోట ఆ పార్టీకి 50, మిగతా 50 శాతం పదవులు టీడీపీ, జనసేనలు పంచుకోనున్నాయి. సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు సమష్టిగా కష్టపడ్డాయి.ఆ క్రమంలో జమ్మలమడుగులో 50 శాతం పదవులు బీజేపీకి పోతే మిగతావిటీడీపీ, జనసేన పంచుకోనున్నాయి. ఇక్కడ టీడీపీ ఇన్చార్జి భూపేష్ రెడ్డి, ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి తమ వర్గీయులకు పదవులు ఇప్పించుకోవడానికి కసరత్తు చేస్తున్నారు. భూపేష్‌రెడ్డి స్వయంగా ఆదినారాయణరెడ్డి సోదరుడి కుమారుడే అవ్వడంతో పదవుల పంపకాలు సజావుగా సాయిపోయే పరిస్థితి కనిపిస్తుంది. కమలాపురంలో పుత్తా చైతన్యరెడ్డి, పులివెంచులలో ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి నేతృత్వంలో పదవుల పంపిణీ జరగనుందట.ఈ సారి ఎమ్మెల్యేలు, స్థానిక నేతల సిఫార్సులు లేకుండా కష్టపడ్డ వారిని గుర్తించి పదవులు ఇచ్చే దిశగా పార్టీల పెద్దలు అభిప్రాయసేకరణ చేస్తున్నారంట. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అవి ఎప్పుడు జరిగినా వైసీపీని అడ్రస్ లేకుండా చేయాల్న పట్టుదలతో చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ఉన్నారంట. అందుకే ఈ సారి రికమండేషన్స్ పట్టించుకోకుండా నిజంగా పార్టీ కోసం కష్టపడ్డ హార్డ్‌కోర్ కేడర్‌కి పదవుల్లో ప్రయారిటీ ఉంటుందంటున్నారు.


## ఏపీలో రూ.75,000 కోట్లతో బీపీసీఎల్ పరిశ్రమ ఏర్పాటు కాబోతోంది

-మొదటిపేజీ తరువాయి




విన్ ఫాస్ట్ సంస్థ ముందుకొచ్చిందని వివరించారు. ఏపీలో పెట్టుబడులకు అమెరికా కాన్సులేట్ జనరల్ జెన్నిఫర్ కూడా ఆసక్తి కనబరిచారని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. ఇక, దేశంలోనే ఉత్తమ పారిశ్రామిక విధానం తీసుకురావాలని నేటి సమీక్ష సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఉత్తమ ఎంఎస్ఎంఈ, క్లస్టర్ విధానాలు అమలు చేస్తామని తెలిపారు. సీబీఎన్ బ్రాండ్ తో పారిశ్రామికవేత్తలకు అనుకూల విధానాలు అమలు చేస్తామని వివరించారు. రాష్ట్రంలో నాలుగు ఇండస్ట్రియల్ క్లస్టర్లు ప్రారంభించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని టీజీ భరత్ వెల్లడించారు. ఇప్పటికే రాష్ట్రంలో కృష్ణపట్నం, ఏపీ బల్క్ డ్రగ్ పార్క్, ఓర్వకల్లు, కొప్పర్తిలో 4 ఇండస్ట్రియల్ క్లస్టర్లు ఉన్నాయని వివరించారు. కొత్తగా కుప్పం, లేపాక్షి, దొనకొండ, మూలపేటలో క్లస్టర్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. చిత్తూరు నోడ్ కింద రూ.1,350 కోట్లతో అభివృద్ధి పనులు చేపడతామని వెల్లడించారు. రాజధాని అమరావతి సమీపంలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయాలనేది తమ ప్రభుత్వ ఆలోచన అని మంత్రి టీజీ భరత్ తెలిపారు. గతంలో ఏపీలో పెట్టుబడులు పెట్టాలంటే పారిశ్రామికవేత్తలు భయపడే పరిస్థితి కల్పించారని మంత్రి టీజీ భరత్ విమర్శించారు. గతంలో పారిశ్రామికవేత్తలను షేర్లు, పర్సంటేజీలు అడిగే పరిస్థితి ఉండేదని తెలిపారు.

## వైసీపీ ప్రభుత్వంలో ఇండస్ట్రీ దుర్వినియోగం



-మొదటిపేజీ తరువాయి

వెళ్లారని అధికారులు వివరించారు. పరిశ్రమలకు కేటాయించిన భూములు దుర్వినియోగం అయ్యాయని తెలిపారు. దీనిపై సీఎం చంద్రబాబు స్పందిస్తూ, కంపెనీలను తిరిగి రప్పించేందుకు గట్టిగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. పారిశ్రామికవేత్తల్లో నమ్మకం కలిగించేందుకు వారితో తానే మాట్లాడతానని చంద్రబాబు వెల్లడించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో భూముల లభ్యత, పారిశ్రామిక అనుకూల ప్రాంతాలపైనా ఈ సమీక్షలో చర్చించారు.

### ఆరోగ్యశ్రీపై తప్పుడు ప్రచారం చేస్తే చర్యలు తప్పవు మంత్రి కొలుసు పార్థసారథి

ఆరోగ్యశ్రీపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నారంటూ మంత్రి కొలుసు పార్థసారథి మండిపడ్డారు. అబద్ధాలు ప్రచారం చేసే పత్రికలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆరోగ్యశ్రీ పథకంపై తప్పుడు ప్రచారం మానుకోవాలని హితవు పలికారు. బిల్లులు చెల్లించకపోవడంతో గతంలో అనేక ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేశాయని మంత్రి పార్థసారథి వెల్లడించారు. పేదలకు వైద్యం అందకుండా చేసిన అసమర్థ పాలన జగన్ ది అని విమర్శించారు. ప్రజలు కూటమి ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని అన్నారు.

### జలవనరుల శాఖపై మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్ష

రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులతో సమీక్ష నిర్వహించారు. కృష్ణా డెల్టా, సాగర్ ఆయకట్టుకు తాగు, సాగునీరు విడుదలపై చర్చించారు. కృష్ణా బోర్డుకు తెలిపి నీరు విడుదల చేయాలని మంత్రి నిమ్మల అధికారులకు నిర్దేశించారు. తొలుత తాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు.

నెల్లూరు టౌన్ ప్లానింగ్ విభాగంపై దృష్టి సారించిన మంత్రి నారాయణ ఏపీ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ నెల్లూరు టౌన్ ప్లానింగ్ విభాగంపై దృష్టి సారించారు. భవన నిర్మాణం, లేఅవుట్ల అనుమతుల జారీలో జాప్యం నివారించాలని అధికారులను ఆదేశించారు. నెల్లూరు కార్పొరేషన్ లోని పెండింగ్ దరఖాస్తులపై రేపు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు. మంత్రి నారాయణ, ఉన్నతాధికారులు ఈ స్పెషల్ డ్రైవ్ లో పాల్గొననున్నారు. రేపు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నారు.

## షర్మిల ట్రాప్‌లో జగన్

-మొదటిపేజీ తరువాయి

ఎత్తుకున్నారు.. దాన్ని కంటిన్యూ చేస్తున్నారు కూడా. వైసీపీ వద్ద ఎలాంటి అస్త్రాలు లేకపోవడంతో షర్మిల ఎత్తుకునే హోదా అస్త్రాన్ని ఐదేళ్ల తర్వాత మళ్లీ వైసీపీ ఎత్తుకున్నట్లు కనిపిస్తోంది. ఒకవిధంగా చెప్పుకోవాలంటే వైఎస్ షర్మిల ట్రాప్‌లో జగన్ పడ్డారని కొందరు నేతలు ఓపెన్‌గా చెబుతున్నారు.లోక్‌సభలో మళ్లీ వైసీపీ, ప్రత్యేకహోదా పల్లవిని ఎత్తుకుంది. బడ్జెట్‌పై జరిగిన చర్చలో మాట్లాడిన ఎంపీ మిథున్‌రెడ్డి, ప్యాకేజీని అక్కడి ప్రజలు అంగీకరించరన్నారు. హోదా కావాలని గడిచిన ఐదేళ్లలో టీడీపీ డిమాండ్ చేసిందని, దానికి వాళ్లు కట్టుబడి ఉండాలన్నారు. ఈ విషయంలో టీడీపీతో కలిసి తాము నడవడానికి సిద్ధంగా ఉన్నామంటూ సంకేతాలు ఇచ్చారు. ఏపీలో టీడీపీ అధికారంలో ఉండగా జగన్ ఇదే స్ట్రాటజీని అవలంభించారు. ఎన్డీయే నుంచి టీడీపీ దూరమైంది. ప్రధాని మోదీ సైతం జగన్ ట్రాప్‌లో చంద్రబాబు పడ్డారని అప్పట్లో ప్రస్తావించిన విషయం తెల్సిందే.ఇప్పుడు అదే చేయాలన్నది మాజీ సీఎం ఆలోచనగా కనిపిస్తోంది. మొత్తానికి జగన్ వద్ద అస్త్రాలు లేక పోవడంతో షర్మిల పల్లవిని ఎత్తుకున్నారని అంటున్నారు. బీజేపీకి రాజ్యసభలో బలం లేదు. ముఖ్యంగా వైసీపీ మద్దతు ఆ పార్టీకి అవసరం. హోదాపై ప్రధానమంత్రి వద్ద వైసీపీ డిమాండ్ చేస్తే బాగుంటుందని అంటున్నారు. దీనిపై సభలో మాట్లాడితే ఫలితం ఉండదని అంటున్నారు నేతలు. అందివచ్చిన ఈ అవకాశాన్ని వైసీపీ వినియోగించుకుంటుందా? లేక సొంత వ్యవహారాల కోసం వాడుకుంటుందా? అనేది చూడాలి.

## కోనసీమ జిల్లాలను చుట్టేసిన గోదావరి

**కాకినాడ :** కోనసీమ జిల్లాను గోదావరి చుట్టేసింది. కోనసీమ ప్రాంతంలో మెజార్టీ గ్రామాలు చెరువులను తలపిస్తున్నాయి. అలాగే పంట పొలాలు కొట్టుకుపోయాయి. మరోవైపు రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతం కూడా అతలాకుతలం అయింది. చాలా గ్రామాలు నీటిలోనే ఉన్నాయి.గోదావరి మహోగ్రరూపం దాల్చింది. భద్రాచలం వద్ద గోదావరి 54 అడుగులకు చేరింది. దీంతో అక్కడ మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ధవళేశ్వరం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ధవళేశ్వరం వద్ద గోదావరి నీటిమట్టం 15.30 అడుగులకు చేరింది. 175 గేట్లు ఎత్తి దిగువకు 15.36 క్యూసెక్కుల నీరు సముద్రంలోకి వదులుతున్నారు. 9,000 క్యూసెక్కుల నీటిని తూర్పు, పశ్చిమ, మధ్య డెల్టా కాల్వలకు విడుదల చేశారు. దీంతో లంక గ్రామాలన్నీ ముంపులో ఉన్నాయి. కోనసీమ జిల్లాను గోదావరి చుట్టేసింది. కోనసీమ ప్రాంతంలో మెజార్టీ గ్రామాలు చెరువులను తలపిస్తున్నాయి. అలాగే పంట పొలాలు కొట్టుకుపోయాయి. మరోవైపు రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతం కూడా అతలాకుతలం అయింది. చాలా గ్రామాలు నీటిలోనే ఉన్నాయి. కొన్ని గ్రామాలకు బయట ప్రపంచంతో రాకపోకలు నిలిచిపోయాయి.కోనసీమ జిల్లాల్లో సఖినేటిపల్లి మండలంలో గ్రామాల్లోకి వరద నీరు ముంచెత్తుతోంది. ముమ్మిడివరం మండలం గురజాపులంక, లంక ఆఫ్ ఠానేలంక, కూనలంక, చింతల్లంక, కాట్రేనికోన మండలం పల్లంకుర్రు, పి. గన్నవరం మండలంలో శివాయలంక, చినకందపపాలెం గ్రామాల్లో ఇళ్లల్లోకి నీరు ప్రవాహిస్తోంది. గ్రామాల్లో నీరు నడుంలోతు ఉంది. దీంతో ప్రజలకు కంటిమీద కునుకు లేదు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# ఢిల్లీ స్వాతంత్ర్య వేడుకకు కరేడు పాఠశాల ఎంపిక



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 31)
మండల పరిధిలోని కరేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తెలుగు ఉపాధ్యాయుడు కాటాబత్తిన కృష్ణ, విద్యార్థి కాటంగారి సాయి చరణ్ ఈ సంవత్సరం ఆగస్టు 15వ తేదీన ఢిల్లీలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొనుటకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పన్నూరు శ్రీనివాసులు తెలియజేశారు. మన రాష్ట్రం నుంచి ఐదు స్కూళ్లకు చెందిన ఉపాధ్యాయులు విద్యార్థులు ను మాత్రమే కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. స్వాతంత్ర వేడుకలకు ఎంపికైన ఉపాధ్యాయుడు, విద్యార్థిని పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# ఆక్వా కల్చర్ సాగును పరిశీలించిన కలెక్టర్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 31)
కొత్తపట్నం మండలం గమళ్ళపాలెంలోని రవి హేచరీను, ఈతముక్కల గ్రామంలో రొయ్యల సాగును, సింగరాయకొండలో గల దేవి సీ ఫుడ్స్‌ను బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా సందర్శించి రొయ్యపిల్లల ఉత్పత్తి ప్రక్రియను, రొయ్యల సాగును, రొయ్యల ఎగుమతుల్లో భాగంగా చేపట్టనున్న ప్రాసెస్సింగ్ ప్రక్రియను పరిశీలించారు. తొలుత జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, మత్స్య శాఖ అధికారులతో కలసి కొత్తపట్నం మండలం, గమళ్ళపాలెంలోని రవి హేచరీ ను సందర్శించి రొయ్య పిల్లల ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించడంతో పాటు సీ వాటర్ రిజర్వాయర్ యూనిట్‌ను, ఫీడ్ యూనిట్‌ను, షవర్ యూనిట్, స్టోర్ రూమ్ తదితర విభాగాలను చూడటం జరిగింది. ఈ సందర్భంగా రవి హేచరీ నిర్వాహకులు సుబ్బారెడ్డి రొయ్య పిల్లల ఉత్పత్తి ప్రక్రియలో భాగంగా వివిధ యూనిట్ల పనితీరు జిల్లా కలెక్టర్ కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఈతముక్కల గ్రామ పరిధిలో చేపడుతున్న ఆక్వా కల్చర్ ను పరిశీలించారు. రొయ్యలను సాగుచేస్తున్న ఆక్వా రైతు కుల్లూరు సుబ్బారావుతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఎన్ని ఎకరాలు రొయ్యల సాగు చేస్తున్నారు,






# మోటుమాల కేజీబీవీ లో ఇంటర్ బాలిక ప్రసవం

## పుట్టిన వెంటనే మరణించిన మగ శిశువు

## ప్రత్యేక కమిటీ నియమించిన కలెక్టర్ తమీమ్ అన్సారియా





(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, జులై 31)
కొత్తపట్నం మండలం మోటుమాల పరిధిలో కస్తూరిబా బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న బాలిక సభ్య సమాజం తలదించుకునేలా ప్రసవించిన సంఘటన జరిగింది. వివరాల్లోకి వెళితే తెలంగాణ రాష్ట్రానికి చెందిన తెలంగాణ రాష్ట్రం భద్రాచలంకు చెందిన ఓ మైనర్ బాలిక ఆమె కుటుంబ సభ్యులతో కలిసి ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలం మర్రిచెట్ల పాలెం వద్ద నివాసం ఉంటున్నారు. గంగారాణి కుమార్తె పదవ తరగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దేవరపాలెంలో పూర్తి చేసుకుని ఆన్‌లైన్ దరఖాస్తు ద్వారా కొత్తపట్నం మండలం మోటుమాల కేజీబీవీలో ఇంటర్మీడియట్ బైపిసి ప్రథమ సంవత్సరం చదువుతుంది. జూన్ 19 వ తేదీన కేజీబీవీలో చేరి 26వ తేదీ వరకు ఉండి తిరిగి ఇంటికి వెళ్ళింది. మరల జులై 11వ తేదీ కేజీబీవీ కి హాజరై 31 జులై వరకు ఉన్నది. కేజీబీవీలో ఇంటర్ ప్రవేశం పొందిన దగ్గర నుండి కేవలం 26 రోజులు మాత్రమే కళాశాలలో ఉన్నట్లు సమాచారం. బుధవారం ఉదయం 10.30 సమయంలో బాత్రూంకు వెళ్లిన విద్యార్థిని తలుపు వేసుకొని ఎంతసేపటికి బయటకు రాకపోవడంతో అనుమానం వచ్చి సిబ్బంది ప్రిన్సిపాల్‌కు సమాచారం ఇచ్చారు. స్పందించిన ప్రిన్సిపల్ అరుణకుమారి వెంటనే బాత్రూం వద్దకు వచ్చి (తరువాయి 4లో...)

# గంజాయి రవాణా ముఠా అరెస్టు

## 8 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

## ముద్దాయిల నుంచి 40 కిలోల గంజాయి, రెండు వాహనాల స్వాధీనం

## గంజాయి నిల్వల సమాచారం తెలిస్తే సహకరించాలి

## ప్రజలకు పోలీసుల పిలుపు



(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, జులై 31)
ప్రభుత్వం గంజాయి చెలామణి, సాగు నిరోధానికి చర్యలు చేపడుతున్నా క్షేత్ర స్థాయిలో మాత్రం యథేచ్ఛగా పెడ్లర్‌లు, చిన్న చిన్న చెలామణి దారులు పెట్రేగి పోతున్నారు. విశాఖ పట్నం ప్రాంతం నుంచి గంజాయి సాగుదారులు పెద్ద ఎత్తున ఒంగోలు, నెల్లూరు, చెన్నై ఇతర ప్రాంతాలకు గంజాయి రవాణా చేసే ముఠా సమాచారంతో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ స్వీయ పర్యవేక్షణలో ఒంగోలు డిఎస్పీ ఎం.కిషోర్ బాబు, సింగరాయకొండ సిఐ దాచేపల్లి రంగనాథ్, ఎస్సై తుళ్లూరు శ్రీ రాంలు ప్రత్యేక నిఘా పెట్టారు. సింగరాయకొండ సమీపంలోని (ఎన్ హెచ్ 16) పోలేరమ్మ గుడి వద్ద గంజాయి చెలామణి చేసే ముఠా సమాచారంతో పోలీస్ సిబ్బంది దాడి చేసి ఎనిమిది మంది ముఠా సభ్యులతో పాటు వారి వద్ద నుంచి 40 కిలోల గంజాయి రెండు వాహనాలను స్వాధీనం చేసుకుని, అరెస్టు చేసి రిమాండ్‌కి పంపినట్లు ఒంగోలు డిఎస్పీ కిషోర్ బాబు మీడియాకి వివరించారు. ఈ సందర్భంగా డిఎస్పీ కిషోర్ బాబు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ దామోదర్ ప్రత్యేకించి గంజాయి చెలామణిపై దృష్టి పెట్టాలని ఆదేశించడంతో తీర ప్రాంతం, రైల్వే కూడలి గ్రామం సింగరాయకొండ కేంద్రంగా పెట్టిన నిఘాలో విశాఖపట్నం నుంచి సింగరాయకొండ ప్రాంతం కేంద్రంగా గంజాయి చెలామణి సమాచారం తమ సిబ్బంది రాబట్టారని వివరించారు. దీంతో రంగంలో దిగిన సింగరాయకొండ పోలీస్‌లు రెండు బృందాలుగా గంజాయి చెలామణి రవాణా చేసే ముఠాని అదుపులోకి తీసుకున్నారు. ముద్దాయిల విచారించగా గంజాయి చెలామణి రాకెట్ గుట్టురట్టయిందని ఆయన పేర్కొన్నారు. ముద్దాయిలు కోల వినోద్ కుమార్, గోగుల రాజశేఖర్, అర్జున్ జెమిని, షేక్ అజారుద్దీన్, షేక్ అబ్దుల్ సమీర్, మూరం వంశి, గోపిరెడ్డి మహేష్, మాచునూరి మదన్‌లను అదుపు లోకి తీసుకుని విచారించగా గంజాయి రాకెట్ గుట్టు బయట పడిందని చెప్పారు. వినోద్ కుమార్, రాజశేఖర్,జెమినిలు వైజాగ్ కి చెందిన దినేష్ వద్ద గంజాయిని తక్కువ ధరకి కొనుగోలు చేసి నెల్లూరు, ఒంగోలు, చెన్నై ప్రాంతాల్లో చెలామణి చేస్తూ అధిక లాభాలు గడిస్తున్నారని డీఎస్పీ తెలిపారు. వీరు ఒంగోలుకి చెందిన షేక్ అజారుద్దీన్, అబ్దుల్ సమీర్ లకు 20 కిలోల గంజాయి ని చెలామణి చేస్తున్నారని, వంశి, మహేష్, మదన్‌లకు 20 కిలోలు గంజాయి అందజేశారు. ఒంగోలు ప్రాంతం లో నిఘా ఉండడం, తనిఖీల కారణంగా వారు ఒక వాహనంలో 40 కిలోల గంజాయిని తీసుకుని ఎన్ హెచ్ 16 లోని సింగరాయకొండ పోలేరమ్మ గుడి ప్రాంతంలో చేతులు మారుతుండగా సింగరాయకొండ పోలీస్ లు చాకచక్యంగా పట్టుకుని గంజాయి చెలామణి ముఠాని అదుపులోకి తీసుకున్నారని డిఎస్పీ వివరించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గంజాయి చెలామణిని అణచివేసే క్రమంలో సింగరాయకొండ పోలీస్‌లు కనపరిచిన చొరవ, చాకచక్యానికి జిల్లా ఎస్పీ దామోదర్, డిఎస్పీ కిషోర్ బాబు అభినందించారు. గంజాయి చెలామణి ముఠా ఆట కట్టించడంలో చొరవ చూపిన సిఐ దాచేపల్లి రంగనాథ్, ఎస్ఐ తుళ్లూరు శ్రీరాం, ఏఎస్ఐ శేషారెడ్డి, హెచ్‌సి శ్రీమన్నారాయణ(శివ), తిరుపతి స్వామి, విజయ్, శ్రీనివాసరావు, శ్యాం సుందర్, సుమన్, బాల రాజులను జిల్లా ఎస్పీ దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు.

# ఐదుగురు ఆలయ ఈఓల సస్పెన్షన్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 31)
వైకాపా పాలనా కాలంలో ఆలయాల్లో ఇష్టానుసారంగా వ్యవహరించిన ఈఓలను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని పలు ఆలయాల్లో పనిచేసిన ఐదుగురు ఈఓలు అధికార దుర్వినియోగం చేసినట్లు తేలడంతో వారిని సస్పెండ్ చేస్తూ దేవాదాయ, ధర్మాదాయశాఖ కమిషనర్ ఎస్ సత్యనారాయణ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈఓలు డి వెంకటేశ్వర్లు, వి గిరికృష్ణ, బి మల్లికార్జునరెడ్డి, యు జానకమ్మ, కె.పి.వి ప్రసాద్‌లపై చర్యలు తీసుకున్నారు. తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలోని చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయ ఈఓగా పనిచేస్తున్న డి.వెంకటేశ్వర్లు, నెల్లూరు జిల్లా జొన్నవాడలోని మల్లికార్జునస్వామి కామాక్షితాయి అమ్మవారి దేవస్థానంలో ఈఓగా పనిచేసినప్పుడు పాల్పడిన అక్రమాలపై చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం నెల్లూరులోని శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ఈఓగా పనిచేస్తున్న వి.గిరికృష్ణ గతంలో జొన్నవాడలోని శ్రీ మల్లికార్జునస్వామి కామాక్షితాయి అమ్మవారి దేవస్థానంలో ఈఓగా పనిచేసినప్పుడు పాల్పడిన అక్రమాలపై చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం నెల్లూరు గ్రామ దేవత ఆలయంలో ఈఓగా పనిచేస్తున్న మల్లికార్జునరెడ్డి గతంలో వింజమూరు మండలం నల్లగొండ్లలోని శ్రీ గృహమల్లేశ్వర, నరసింహస్వామి ఆలయంలో పనిచేసినప్పుడు పాల్పడిన అక్రమాలపై సస్పెండ్ చేశారు. అదేవిధంగా ఉలవపాడు మండలంలోని శ్రీ నీలకంఠేశ్వరస్వామి ఆలయ ఈఓలుగా పనిచేసిన కెపివి ప్రసాద్, జానకమ్మ ఆలయ భూముల్లో అక్రమంగా మైనింగ్ జరుగుతున్నా అడ్డుకోకపోవడంతో పాటు వారికి సహకరించారని నిర్ధారణ కావడంతో సస్పెన్షన్ వేటు పడింది.

# మంత్రి లోకేష్ ఓఎస్డీగా ఆకుల వెంకటరమణ



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం మున్సిపాల్టీ, జులై 31)
రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్‌కు ఓఎస్‌డిగా మార్కాపురం పట్టణానికి చెందిన ఆకుల వెంకటరమణ నియమితులయ్యారు. ఈయన గతంలో తూర్పు గోదావరి జిల్లాలోని చింతూరు ప్రాంతంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా పనిచేసారు. ఆ సమయంలో అక్కడ గిరిజనుల జీవన ప్రమాణాలను పెంపొందించేందుకు ఎంతో కృషి చేశారు. అనంతరం కడప జిల్లా బద్వేల్ రెవెన్యూ డివిజన్‌కు ఆర్డీవోగా సమర్థవంతంగా పనిచేసి అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ ఆస్తులను కాపాడి ప్రజల ప్రశంసలు పొందారు. ఆకుల వెంకట రమణ ఉమ్మడి రాష్ట్రంలో నాడు జరిగిన గ్రూప్ 1 పోటి పరీక్షలలో ప్రథమ స్థానం సాధించి యువతి, యువకులకు మార్గదర్శకంగా నిలిచారు. అంతేగాక ఈయన వారి తల్లిదండ్రులైన ఆకుల శ్రీరాములు, లక్ష్మీ నరసమ్మ మోమెరియల్ ట్రస్ట్ పేరు మీద మార్కాపురం పట్టణంలో గ్రంథాలయాన్ని సొంతంగా స్థాపించి తద్వారా పోటీ పరీక్షలకు హాజరయ్యే యువతీ, యువకులకు ఉచితంగా స్టడీ మెటీరియల్‌ను అందజేసి వారి అభిమానాన్ని నేటికీ పొందుతున్నారు. మంత్రి లోకేష్ ఓఎస్డిగా ఆకుల వెంకటరమణ నియమితులు కావడంపై పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# మోటుమాల కేజీబీవీ లో ఇంటర్ బాలిక ప్రసవం





పక్క రూములో కుర్చీ పైకి ఎక్కించి చూడగా అప్పటికే ప్రసవించిన మగ శిశువు మృతి చెంది ఉండడం, బాత్రూం తలుపు వెనక పెట్టడాన్ని గమనించారు. విషయాన్ని సమగ్ర శిక్ష జిసిడిఓకు తెలిపారు. ఆమె జిల్లా విద్యాశాఖ అధికారికి తెలపడంతో సదరు డిఇఓ జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాకు సమాచారం అందించారు. స్పందించిన జిల్లా కలెక్టర్ అన్సారి జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి, ఐసిడిఎస్ పిడిగా విధులు నిర్వహిస్తున్న మాధురిని ప్రత్యేక కమిటీగా వేసి నివేదిక అందించాలని ఆదేశించారు. దీంతో కదిలిన జిల్లా యంత్రాంగం కేజీబీవీకి చేరుకొని వాస్తవ పరిస్థితులను గమనించి బాలికను కొత్తపట్నం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి తరలించారు. రెండవ పట్టణ సీఐ జగదీష్, కొత్తపట్నం ఎస్ఐ సాంబశివరావు చికిత్స పొందుతున్న బాలికను ప్రాథమిక విచారణ చేపట్టారు. మెరుగైన వైద్య చికిత్స కోసం 108లో ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు తరలించారు. సదరు బాలికకు గర్భం రావడానికి ప్రధానంగా చీమకుర్తి మండలం మర్రిచెట్లపాలెం వద్ద నివసిస్తున్న ముగ్గురు వ్యక్తులు కారణమని బాలిక ప్రాథమిక విచారణలో తెలిపినట్లు సమాచారం. తొలుత ఒక ముస్లిం వ్యక్తితో పరిచయం ఏర్పడి మాట్లాడుతుండడం చూసి అదే గ్రామానికి చెందిన శ్రీనివాస్‌రెడ్డి అనే వ్యక్తి బాలికను బెదిరించి లోబరుచుకొని ఆమెతో వివాహేతర సంబంధాన్ని కొనసాగించినట్లు సమాచారం. వైద్యుల పరిశీలనలో పదవ తరగతి పరీక్షలు జరుగుతునేటప్పటికే బాలిక మూడో నెల గర్భం దాల్చి ఉండవచ్చని తెలిపినట్లు సమాచారం. సదరు శ్రీనివాస్‌రెడ్డికి వివాహమై ముగ్గురు పిల్లలు ఉన్నారని సమాచారం. పోలీసుల విచారణలో బాలిక పోలీసులకు సహకరించలేదని, నా ఇష్టం మీరెవరు నన్ను అడగటానికి అని ఎదిరించినట్లు కూడా తెలిసింది. బాలిక బాల్ బ్యాట్మెంటన్, డిస్క్ త్రోలో రాష్ట్రస్థాయి అవార్డులు పొందినట్లు కూడా తెలుస్తోంది. దీని పై రెండవ పట్టణ సిఐ జగదీష్‌ను విలేకరులు ప్రశ్నించగా ప్రాథమిక విచారణ తాము చేపట్టామని, కేసు చీమకుర్తి మండలానికి సంబంధించిందని అక్కడ వారు కేసు దర్యాప్తు చేపట్టారని, త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడిస్తారని ఆయన తెలిపారు.

## అన్ ఎంప్లాయిడ్ యూత్‌కు ఉచిత శిక్షణ, ఉపాధి అవకాశం




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 31)

పీపుల్ ట్రీ ఫౌండేషన్ ఎన్ఎస్డిసి అనుబంధ సంస్థ సెంట్రల్ , స్టేట్ గవర్నమెంట్, సిఎస్ ఆర్ ద్వారా అన్ ఎంప్లాయిడ్ యూత్‌కు ఉచిత శిక్షణ ఉపాధి అవకాశాలు వివిధ రంగాలైన నిర్మాణ, బ్యాంకింగ్, రిటైల్ రంగాల్లో, తయారీ రంగంలో శిక్షణ ఇచ్చి ఉచిత భోజన, వసతి ఏర్పాటు చేసి వాళ్లకి తగిన ఉద్యోగం కల్పించి ఒక మంచి పౌరునిగా తీర్చిదిద్దబడుతుందన్నారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ఈ ఫౌండేషన్ ఇప్పటి వరకు 13 రాష్ట్రాల్లో లక్ష మంది యువతకి పైగా శిక్షణ ఇచ్చి 70 వేల మంది యువతకు ఉద్యోగాలు కనిపించిందన్నారు. ఈ ఆఫీసు మన నెల్లూరులో ఆర్టీసీ కాలనీలో బుజబుజ నెల్లూరు దగ్గరలో మల్టీ స్కిల్ టెక్నీషియన్ కోర్సుల్లో ఉచిత భోజన, వసతితో పాటు శిక్షణ ఖచ్చితమైన ఉద్యోగం కల్పించబడుతుందన్నారు. ఆసక్తిగలవారు 18 నుండి 36 ఏళ్లలోనే వయసుగల యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆ సంస్థ ప్రాజెక్టు హెడ్ సురేష్‌రెడ్డి, ఆ సంస్థ యొక్క సెంటర్ ఇంచార్జ్ కే శ్రీను నాయక్ తెలిపారు. పూర్తి వివరాలకు 6303806524, 9948132173 నంబర్‌లను సంప్రదించాలని కోరారు.

## ఆక్వా కల్చర్ సాగును పరిశీలించిన కలెక్టర్











ఎకరాకు ఎంత ఖర్చు అవుతుంది, రొయ్య పిల్లలను ఎక్కడనుండి కొనుగోలు చేస్తారు తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, సింగరాయకొండలో గల దేవి సీ ఫుడ్స్ యూనిట్ ను సందర్శించి, రొయ్యల ఎగుమతుల్లో భాగంగా చేపట్టనున్న ప్రాసెస్సింగ్ ప్రక్రియను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ వెంట మత్స్య శాఖ జేడి శ్రీ చంద్రశేఖర్ రెడ్డి, మత్స్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## టార్గెటెడ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ స్కీం కింద చదువుకుంటున్న ఎయిడ్స్ పిల్లలకు పౌష్టికాహారం అందజేయాలి

### జనసేన అధ్యక్షుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ దృష్టికి వారి సమస్యలు

### జనసేన నేత గునుకుల కిషోర్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 31)

కోవూరు నియోజకవర్గంలోని అనాగరోగ్యమైన పిల్లలను చేరదీసి చదివిస్తున్న ఒక స్వచ్ఛంద సేవా సంస్థలో పౌష్టికాహారం సప్లై చేసిన దీక్షిత్‌తో జనసేన పార్టీ నాయకులు గునుకుల కిషోర్, సామాజిక స్పృహ కలిగిన డాక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరు రూరల్ లో అబైండింగ్ హోప్ చర్చిలో నిర్మల్ కుమార్ కూడా గడచిన నాలుగేళ్లుగా అనేకమంది వ్యాధిగ్రస్తులైన పిల్లలు చేరదీసి న్యూట్రిషన్ ఫుడ్ అందిస్తూ వారు అన్న మాటలు ఇంకా గుర్తున్నాయన్నారు. హెవీడోస్ మెడిసిన్ వాడుతున్న ఈ పిల్లలకు పౌష్టికాహారం అందిస్తే వీరిలో కూడా ప్రతిభావంతంగా చదవగల విద్యార్థులను తయారు చేయగలమన్నారు. ఈ రోజు దానికి నిదర్శనం ఈ సేవా సంస్థలు ఎంసెట్ ర్యాంక్ సాధించిన విద్యార్థి అన్నారు. గత ప్రభుత్వం పిల్లలకు కేవలం మెడిసిన్ మాత్రమే అందించింది కానీ దానికి తట్టుకోగలిగిన పౌష్టికాహారాన్ని అందించలేకపోయిందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే వీరందరికీ 4000 రూపాయలు పెన్షన్ ఇచ్చినప్పటికీ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కి మా జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్ జిల్లా లో అధిక శాతం ఎయిడ్స్ వ్యాధి పీడిత దాదాపు 750 పిల్లలకి టార్గెటెడ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ స్కీం కింద వీరందరికీ పౌష్టికాహారం అదే విధంగా చూడమని అభ్యర్థిస్తామన్నారు. ఇంట్లో ఉన్న ఒకరిద్దరి పిల్లల్ని చూసుకోవడం కష్టంగా ఉన్న కాలంలో ఇంతమంది పిల్లల్ని అది కూడా సింగల్ పేరెంట్, అసలు పేరెంట్ లేని పిల్లల్ని సాల్మన్ చేరదీసి చదివించడం అభినందించనీయ దగిన విషయమన్నారు. హౌసీ చేస్తూ పేద ప్రజలకు వైద్య సేవ చేయాలని, ఇక్కడికి విచ్చేసి రాబోవు రోజుల్లో పేదలకు ఫ్రీ మెడికల్ కాంప్స్ చేస్తామని చెబుతున్న యువ వైద్యులకు ఇద్దరికీ అభినందనలు తెలిపారు. సమాజ శ్రేయస్సుకు చేసే పనులకు జనసేన పార్టీ తరపున నన్ను పిలవడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

## చింతారెడ్డిపాలెంలో మెజారిటీ సంతోషాన్నిచ్చింది

### రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 31)

తన గెలుపుకంటే చింతారెడ్డిపాలెం గ్రామంలో తనకు మెజారిటీ రావడం తనకు ఎక్కువ సంతోషాన్నిచ్చిందని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. నేడు నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 12వ డివిజన్, చింతారెడ్డిపాలెంలో బుధవారం సుమారు రూ. 50 లక్షల నిధులతో సీసీ రోడ్లు, డ్రైన్ల పనులకు శంకుస్థాపన చేసిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, టిడిపి నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డపనేని రాజా నాయుడు పాల్గొన్నారు. అత్యంత నాణ్యతా ప్రమాణాలతో వేగవంతంగా ఈ పనులు చేయండని అధికారులను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ఈ రూ. 50 లక్షల నిధులు చింతారెడ్డిపాలెం గ్రామానికి సరిపోవన్నారు. భవిష్యత్తులో మరిన్ని నిధులు ఈ ప్రాంతానికి తీసుకు వచ్చి అభివృద్ధి చేస్తామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. గత ఎన్నికల్లో చింతారెడ్డి పాలెం ప్రజలు నన్ను అక్కున చేర్చుకున్నారు. మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచిన సంతోషం కంటే ఈ ఎన్నికల్లో చింతారెడ్డిపాలెం గ్రామంలో నాకు మెజారిటీ రావడం జరిగిందని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో అబ్రహం, మలాకి, తనూజ, ఏసయ్య, యెహోషువ, రాజేష్, జశ్వంత్, డ్యానీ, ఆంటోనీ, సుమంత్, నాని, ప్రేమ్, వెంకటేష్, వంశీ, నంద కుమార్, సువర్ణ, సుమంత్, క్రాంతి కుమార్, స్టాలిన్, సిసింద్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు వెంకటరామిరెడ్డికి పూర్వ విద్యార్థుల సన్మానం



(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, జులై 31)

అన్నపురెడ్డి వెంకట రామిరెడ్డిని మండలంలోని గన్నవరంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పదవి విరమణ సందర్భంగా విజ్ఞాన్ రెసిడెన్షియల్ స్కూల్ పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సహ ఉపాధ్యాయులు, స్కూల్ పూర్వ విద్యార్థులు నరాల శ్రీనివాసులురెడ్డి, రెడ్డెం తిరుపతిరెడ్డి, తమ్మినేని శ్రీరామరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, శ్యామల కృష్ణారెడ్డి, గుంటక రవీందర్‌రెడ్డి, కొత్తపల్లి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## జన విజ్ఞాన వేదిక నాయకులు జంప కృష్ణ కిషోర్ మొదటి వర్ధంతి



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 31)

జన విజ్ఞాన వేదిక నాయకులు జంప కృష్ణ కిషోర్ మొదటి వర్ధంతి సభ కనిగిరి పట్టణంలోని వివేకానంద స్టడీ సర్కిల్లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జనవిజ్ఞాన వేదిక జాతీయ ఉపాధ్యక్షుడు షేక్ గయాజ్ భాషా మాట్లాడుతూ జంపా బ్యాంకు ఉద్యోగిగా ఉండి కూడా జన విజ్ఞాన వేదిక ఆవిర్భావం నుంచి శాస్త్ర ప్రచారాన్ని మొదలుపెట్టారని, ఎన్నో కార్యక్రమాలకు చేయూత ఇచ్చారని, ఎంతోమంది కార్యకర్తలు ఉన్నారు. నాయకులను తయారు చేసినటువంటి ఘనత ఆయనది అన్నారు. ఆయన అవయవదానం కూడా చేశారని, మెడికల్ కాలేజీకి తన భార్య కూడా అవయవదానం చేశాన్నారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక నాయకులు ఆదినారాయణ, ధనుంజయ, పనేంద్ర పాల్గొన్నారు.

## దాసు కుటుంబ సభ్యులను పరామర్శించిన నేదురుమల్లి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 31)
ఇటీవల దాసు కుటుంబ సభ్యులు మరణించారన్న విషయం తెలుసుకుని అతని స్వగ్రామమైన సైదాపూర్ మండలంలోని గంగదేవిపల్లి గ్రామానికి తిరుపతి జిల్లా వైసీపీ అధ్యక్షుడు నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా తిరిపి దాస్‌ని పరామర్శించారు. ఈ సందర్భంగా హత్య జరిగిన తీరుతున్నలపై దాసుతో చర్చించారు. దాసు కుటుంబం కుటుంబానికి అన్ని వేల అందుబాటులో ఉంటానని అని అన్నారు. వారిని అన్నివేళ ఆదుకుంటామన్నారు. భార్య,పిల్లల,తమ్ముడు మృతి పట్ల ఆయన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి వెంట సైదాపూర్ మండలం నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## 4న వామ్ ఆదోని వారి ఆధ్వర్యంలో "స్వర్ణామృత ప్రాసనం" మందు పంపిణీ

(షణ్ముఖ వెలుగు, ఆదోని, జులై 31)
వికాస తరంగిణి వారి సహకారంతో శ్రీ కాకుబాళ్ నగేష్ సౌజన్యంతో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి మంగళ శాసనాలతో ఒక అపురూప రోగనిరోధక శక్తి వర్ధక స్వర్ణామృత ప్రాసనం (బంగారంతో చేసిన మందు) 6 నెలల నుండి 16 సంవత్సరాల పిల్లలకు పుష్యమి నక్షత్రం రోజున ఆగస్టు 4వ తేదీ ఆదివారం శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం (రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పక్కన) ఆదోని నందు ఉదయం 7 గంటలకు ఈ మందును ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నారై కాకుబాళ్ నగేష్ ఉచితంగా అందజేస్తున్నారని వారు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రాచీన కాలం నుంచి శిశు సంస్కారంలో ఒకటి అయిన "స్వర్ణప్రాసనం" ఔషధం వలన రోగ నిరోధక శక్తి పెంచడం, మేధాశక్తిని పెంచడం, ఆయుష్షును, చర్మ సౌందర్యాన్ని పెంచడం, మానసిక శారీరక ఎదుగుదలను దోహదం చేయడం, స్మరణశక్తి, గ్రహణశక్తి, జ్ఞాపకశక్తి, అభివృద్ధి చేయడం, గ్రహ వ్యాధుల నుంచి దీర్ఘకాలం రక్షించడం లాంటి ఎన్నో విధాల లబ్ధి చేకూరుస్తుందన్నారు. దీర్ఘాయువు ఆయుర్వేదిక్ కేంద్ర- జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఉన్న స్వాములవారు సెలవిచ్చారు. ఈ క్రింది వారికి 3-8-2024 తేదీ లోపల ఎస్ఎంఎస్ ద్వారా గాని, ఫోను ద్వారా గాని, వ్యక్తిగతంగా వచ్చి గాని, పిల్లల పేర్లు రిజిస్టర్ చేయించుకున్న వారికి మాత్రమే ఉచితంగా ఔషధాన్ని అందజేస్తామని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ (వామ్) వామ్ ఆదోని వివరించారు. పిల్లల పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన వారి వివరాలకు వామ్ అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్ గుప్తాను 98494 78178 సంప్రదించాలని, వామ్ కార్యదర్శి నాయకంటి రఘు, 9440415890 ను సంప్రదించాలన్నారు. 6 నెలల నుండి 16 సంత్సరాల వరకు పిల్లలు ఉన్న వారు ఎవరైనా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వామ్ టీమ్ ఆదోని కోరారు.

## మార్కాపురం డివిజనల్ పంచాయతీ అధికారి వై భాగ్యవతిని కలిసిన ఏపీఎన్జీ జీవో అసోసియేషన్



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం మున్సిపాల్టీ, జులై 31)
మార్కాపురం డివిజనల్ పంచాయతీ అధికారిగా వై భాగ్యవతి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పంచాయతీరాజ్ శాఖ మినిస్టీరియల్ సంఘం తరపున ఏపీఎన్జీఓ అసోసియేషన్ మార్కాపురం తాలూకా యూనిట్ సెక్రటరీ వి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా వారిని కలసి పూలబొకేతో అభినందించారు.

## అత్యవసర విమాన లాండింగ్ సౌకర్యాల ఏర్పాటు పై పార్లమెంటులో ఎంపి మాగుంట ప్రశ్న



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 31)
దేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రకృతి వైపరిత్యాలు, కార్యాచరణ ఆకస్మిక పరిస్థితులు సంభవించినపుడు హైవేలపై విమానాలు అత్యవసరంగా దిగుటకు గత 5 సంవత్సరాలలో చేపట్టిన ప్రాజెక్టుల సంఖ్య, ప్రస్తుత స్థితి మరియు పెంపుదల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఆయన ప్రశ్నకు కేంద్ర రోడ్డు రవాణా, హైవేస్ శాఖ మంత్రి నితిన్ జైరాం గడ్కరి సమాధానమిచ్చారు. గత 5 సంవత్సరాలలో దేశంలో అత్యవసరంగా హైవేలపై విమానాలు దిగుటకు మొత్తం 11 ప్రాజెక్టులు చేపట్టబడ్డాయని, అందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లాలో శింగరాయకొండ దగ్గర ప్రాజెక్టుకు సంబంధించి ప్రధాన సివిల్ పనులన్నీ పూర్తి కాగా, బాపట్ల జిల్లాలో రేణింగవరం దగ్గర ప్రాజెక్టు పనులు మొత్తం 2021 నవంబర్ నెలలో పూర్తయ్యాయని తెలిపారు. అస్సాం రాష్ట్రంలో దిబ్రూఘర్ జిల్లాలోని ప్రాజెక్టు, గుజరాత్ రాష్ట్రంలో దేవ్ భూమి ద్వారక జిల్లాలోని ప్రాజెక్టు, జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రంలో అనంతనాగ్ జిల్లాలోని ప్రాజెక్టు పనులు జరుగుచుండగా, రాజస్థాన్ రాష్ట్రంలో సంచోరే జిల్లాలోని ప్రాజెక్టు మరియు వెస్ట్ బెంగాల్ రాష్ట్రంలో మెడినీపూర్ జిల్లాలోని ప్రాజెక్టు పనులు పూర్తికాబడ్డాయని తెలిపారు. అస్సాం రాష్ట్రంలో నాగాన్, బక్షా జిల్లాలలో, రాజస్థాన్ రాష్ట్రంలో ఫలోడి, బార్మేర్ జిల్లాలలో ప్రతిపాదించిన మొత్తం 4 ప్రాజెక్టుల రిపోర్టులు తయారు చేయబడుచున్నాయన్నారు. సాధ్యత రిపోర్టులు వచ్చిన వెంటనే పనులు చేపట్టబడునని కేంద్ర మంత్రి తెలిపారు.

## వృద్ధురాలు అంత్యక్రియలకు సూర్య శ్రీ ట్రస్ట్ ఆర్థిక సాయం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 31)
ఒంగోలు బాలాజీ నగర్‌లో నివసిస్తున్న పొట్లూరి చెంచమ్మ వయసు 80 సంవత్సరాలు గత ఐదేళ్లుగా పక్షవాతంతో బాధపడుతుంది. అంతేగాక ఆమె తలలో గడ్డ ఏర్పడటం వలన రిమ్స్ హాస్పిటల్‌కి వెళ్లి గత ఆరు రోజుల నుంచి ఐసీయూలో చికిత్స పొందుతూ ఈరోజు ఉదయం మరణించింది. ఆమె అంత్యక్రియలకు ఆర్థిక సాయంకు జనసేవ శ్రీనివాస రావు ద్వారా సూర్య శ్రీ ట్రస్ట్ సెక్రెటరీ సర్దార్ భాషను సంప్రదించగా దాతలు చింతం నరేందర్, సామిల్ బొంత, గారి సహకారంతో ఈరోజు 12,200 రూపాయలు ఆర్థిక సాయం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సంఘ సేవకులు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ పొట్లూరి చెంచమ్మ కుమారులు అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారు ఆమె అంత్యక్రియలకు ఆర్థిక స్తోమత లేక సర్దార్ ని సంప్రదించగా మానవత్వంతో అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించారు. ట్రస్ట్ సెక్రెటరీ సర్దార్ భాష మాట్లాడుతూ పక్షవాతంతో ఇబ్బంది పడుతున్న వారి కుమారులకు ప్రభుత్వం నుంచి వికలాంగుల పెన్షన్ అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేస్తామని తెలిపారు. వారి కుటుంబానికి మా ట్రస్టు అండగా ఉంటుందని తెలిపారు.

# ఇరిగేషన్ పనుల్లో అక్రమ దందా



**సర్వేపల్లి నియోజకవర్గం ఇరిగేషన్ పనుల్లో విస్తుపోయేలా కాకాణి లీలలు**
**పార పెట్టకుండా, తట్ట మట్టి ఎత్తకుండానే**
**రూ.18.70 కోట్ల విలువైన పనులకు బిల్లులు**
**పనులు చేయకుండానే బిల్లులు పెట్టించుకున్న**
**కాకాణి గోవర్ధన్‌రెడ్డి బినామీలు**
**రైతులతో కలిసి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి జరిపిన**
**క్షేత్రస్థాయి పర్యటనలో మీడియా సాక్షిగా వెలుగులోకి నిజాలు**







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 31)
సర్వేపల్లి నియోజకవర్గం ఇరిగేషన్ పనుల్లో విస్తుపోయేలా కాకాణి లీలలు బయటపడ్డాయని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. రైతులతో కలిసి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి జరిపిన క్షేత్రస్థాయి పర్యటనలో మీడియా సాక్షిగా నిజాలు వెలుగులోకి వచ్చాయన్నారు. పార పెట్టకుండా, తట్ట మట్టి ఎత్తకుండానే రూ.18.70 కోట్ల విలువైన పనులకు బిల్లులు చేశారంటూ సోమిరెడ్డి ఆరోపించారు. పనులు చేయకుండానే బిల్లులు కాకాణి గోవర్ధన్ రెడ్డి బినామీలు బిల్లులు పెట్టుకున్నారన్నారు. సోమిరెడ్డితో పాటు రైతుల ప్రశ్నలకు ఇరిగేషన్ అధికారులు నీళ్లు నమిలారు. అక్కంపేట పెద్దచెరువులో కంప కూడా తాకకుండానే రూ.15.70 లక్షలతో పూడిక తీసి అభివద్ధి చేసినట్టు రికార్డుల్లో నమోదు చేశారు. పొట్టేళ్ల కాలువలో జమ్ము కూడా పెరకలేదు. పైగా పొలాలకు ఎల్లవ రాకుండా రైతులు గట్టు పోసుకుంటే రూ.15.90 లక్షలతో పనిచేశామని బిల్లు పెట్టుకున్నారన్నారు. రైతు అమీర్ బాషా తన పొలాలకు సొంతంగా వేసుకున్న రోడ్డుకు రూ.14 లక్షలు బిల్లు పెట్టుకున్న వైసీపీ ఘనులు అన్నారు. బందేపల్లి బ్రాంచ్ కెనాల్ హద్దు రాళ్లు నాటకుండా, ట్రెంచ్ తీయకుండానే రూ.90 లక్షలతో పనులు చేసినట్టు నమోదు చేశారు. పనులు చేయకుండానే చేసినట్టు సంతకం పెట్టకపోతే శ్రీకాకుళం బదిలీ చేస్తామని అప్పటి మంత్రి బెదిరించారని అధికారుల అంతర్మధనం.

ఒక్క అక్కంపేటలోనే కాదు, సర్వేపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఇదే దందా నడిచిందన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రూ.150 కోట్ల నుంచి రూ.200 కోట్ల దోపిడీ జరిగి ఉంటుందని ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆరోపించారు.

## కాటూరి శ్రీనుకు జన్మదిన శుభాకాంక్షలు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 31)
పొదిలి మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను జన్మదిన వేడుకలు పట్టణంలోని ఆయన కార్యాలయంలో టీడీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నేతలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పొదిలి మండల తెలుగుయువత అధ్యక్షులు పోపూరి నరేష్‌బాబు, కాలేషా, కాటూరి హరిప్రసాద్, కాటూరి శ్రీను, పరిటాల గిరి, చక్రి, రఫీ, తదితరులు కేక్ కటింగ్ నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# చేనేత పరిశ్రమను కాపాడాలి





(షణ్ముఖ వెలుగు, చీరాల, జులై 31)

భారత ప్రభుత్వం జాతీయ చేనేత దినోత్సవం ఆగస్టు 7వ తేదీన ప్రకటించి చేనేత జాతిని మోసం చేస్తుందని, చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకుండా చేనేతకు సంబంధంలేని ఆగస్టు 7ను చేనేత దినోత్సవంగా ప్రకటించడం వెనక దాగి ఉన్న అసలు విషయం అర్థం చేసుకోకపోతే చేనేత వర్గం మరింత దారుణమైన పరిస్థితులను సంక్షోభాన్ని ఎదుర్కోవాల్సి వస్తుంది. చేనేత దినోత్సవాన్ని ప్రకటించడం ద్వారా మన అందరికీ గౌరవం ఇచ్చినట్లుగా భావిస్తున్నారు. కానీ ఆగస్టు 7, 1905కు ఉన్న ప్రత్యేకతను గురించి విశ్లేషించుకోకపోతే చేనేతలు మోసపోయినట్లే జాతీయ నాయకులు దాదాబాయి నౌరోజి, రన్నడే, జీవీ జోషి మొదలగువారు విదేశీ వస్తువులను బహిష్కరించాలనే నినాదంతో స్వాతంత్ర్య ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా భారత ప్రజలను సమాయత్తం చేయడం వలన జాతీయ ఉద్యమాన్ని బలోపేతం చేశారు. ప్రధానంగా గ్రేట్ బ్రిటన్ నుండి ఈస్ట్ ఇండియా కంపెనీ వారు భారతదేశానికి దిగుమతులు చేస్తున్న టీ-కాఫీ పౌడర్, వంటనూనెలు, సిగరెట్స్, అగ్గిపెట్టెలు, వంట పాత్రలు, సబ్బులు, పెన్నులు, పెన్సిల్లు వంటి వస్తువులను బహిష్కరించి ఉద్యమించారు. స్పిన్నింగ్ మిల్లు లలో తయారైన నూలు అంతా పెద్ద పెద్ద మిల్లులకు, పవర్ లూమ్స్ వారికి సరఫరా చేయబడి చేనేతలకు కావల్సిన చిలపల నూలు అందక తీవ్ర దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొని దేశ స్వాతంత్ర్యం కోసం వాస్తవంగా ఎక్కువగా నష్టపోయింది చేనేత వర్గమే. ఖాదీ, చేనేత పరిశ్రమ సంక్షోభాన్ని గమనించిన "మహాత్మా గాంధీ" చేనేత కార్మికులకు చిలపలనూలును తయారు చేసేందుకు చరఖాలను ఇచ్చి ప్రోత్సహించి భారతీయులందరు గ్రామీణ చేనేత పరిశ్రమను కాపాడాలని, ప్రతి ఇంటిలో చరఖాను ఏర్పాటు చేసుకొని నూలును తయారు చేయడమనేది ఉపవృత్తిగా స్వీకరించాలని పిలుపునిచ్చారు. బ్రిటీష్ వారి వస్త్ర ఉత్పత్తుల దిగుమతులకు పోటీగా భారతదేశంలో తయారై మార్కెట్లో పోటీ ఇస్తున్న మిల్లు, పవర్ లూమ్స్ ఉత్పత్తులను గుర్తించిన బ్రిటీష్ ప్రభుత్వం చేతితో తయారు చేసిన (చరఖా నూలు) నూలును చేనేత మగ్గాలపై వస్త్రోత్పత్తికి మాత్రమే వినియోగించాలని నిబంధనలను ఇండియన్ మర్చంటైజ్ మార్క్స్ యాక్ట్ 1889 విధించగా, దీనిని మార్చి 1934న గవర్నర్ జనరల్ ఆమోదించారు. విదేశీ వస్త్రాలను అమ్మకాలను బహిష్కరించి, స్వదేశీ వస్త్ర ఉత్పత్తిదారులైన చేనేతలను ప్రోత్సహించి చేనేత పరిశ్రమను కాపాడాలని తీర్మానించారు. అప్పటి నుంచి మహాత్మా గాంధీ ఆధ్వర్యంలో జరిగిన తీర్మానం మేరకు భారతదేశమంతా విదేశీ వస్త్రాలను, వస్తువులను అమ్ముతున్న షాపుల ముందు హోర్తాలు, పికెటింగ్‌లు చేశారు. ఈ విధంగా విదేశీ వస్తువులకు, వస్త్రాలకు వ్యతిరేకంగా ఉద్యమం జరుగుతున్నా చేనేతలకు పని చేయడానికి కావల్సినంత నూలు సరఫరా కాలేదు. ఇందుకు చరఖాలపై తయారైన నూలును భారతదేశంలోని మిల్లులు, పవర్ లూమ్స్ వారు వినియోగించుచున్నందున చేనేతల నూలు కొరతకు కారణమని గ్రహించిన "మహాత్మ గాంధీ" అనువంశిక స్వదేశీ కుటీర పరిశ్రమ అయిన చేనేతను రక్షించుకోవాలి అంటే మాంచెస్టర్ దిగుమతులు అయిన విదేశీ వస్త్రాలతో పాటు స్వదేశీ మిల్లు వస్త్రాలను కూడా బహిష్కరించాలని తేది 31, జూలై 1921న ఉమర్ సోభానికి చెందిన ఎల్ఫెన్ స్టోన్ బిల్డింగ్ గేటు వద్ద మిల్లు వస్త్రాలను తగుల బెట్టి, ఈ చర్య ద్వారా స్వదేశీ చేనేతను రక్షించుకోవాలనే సందేశాన్ని జాతికి అంకితం ఇచ్చారు. ఇదే విధంగా మిల్లు వస్త్రాలను రెండో దఫా 9 అక్టోబర్ 1921న ఎల్ఫెన్ స్టోన్ బిల్డింగ్ గేటు వద్ద తగుల బెట్టడం జరిగింది. కావున, చేనేత కార్మికులు చేనేత వృత్తిని, చేనేతల ఉపాధిని రక్షించుకోవడానికి, తీవ్రమవుతున్న చేనేత పరిశ్రమ సంక్షోభాన్ని పరిష్కరించే ప్రభుత్వ విధానాల రూపకల్పనకు జాతీయోద్యమంలో భాగంగా తేది 31 జూలై 1921న ఎల్ఫెన్ స్టోన్ బిల్డింగ్ గేటు వద్ద జరిగిన వస్త్ర దహనం కార్యక్రమం ద్వారా గాంధీజీ ఇచ్చిన స్ఫూర్తితో చేనేత పరిరక్షణ దినం పాటించి భవిష్యత్తు తరాల ఉపాధిని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

## కొత్తపల్లి సుజాతకు అభినందనలు





(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జులై 31)

కొమరోలు మండలం అల్లినగరం శ్రీ మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి ఆధ్వర్యంలో పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పని చేస్తున్న కొత్తపల్లి సుజాత 9, 10వ తరగతి విద్యార్థులకు సొంత నిధులతో బహుమతులు పంపిణీ చేశారు. వివరాల్లోకి వెళితే సోమవారం, మంగళవారం నాడు పాఠశాలలో తెలుగు భాష నందు నిర్వహించిన క్విజ్ పోటీలలో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు ఈ విధంగా విద్యార్థులను ప్రోత్సహించినట్లయితే పిల్లలలో ఉన్న సృజనాత్మకత, శక్తి సామర్థ్యాలు, ఆలోచన పరిధి అభివృద్ధి చెందుతుందని తెలుపుతూ బహుమతులు ప్రదానం చేసిన కొత్తపల్లి సుజాతను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట నారాయణ, కోటేశ్వరరావు, ప్రకాష రావు, శివరాం, చంద్రమోహన్, గురువయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## మదర్ సేవా సమితి ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థినికి సాయం



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 31)

కనిగిరి మున్సిపాలిటీలోని గార్ల పేట బస్టాండ్‌లోని ఏబి సూపర్ స్పెషాలిటీ క్లినిక్ నందు మదర్ సేవాసమితి ఆధ్వరంలో ఎంఎస్ ఆర్ కాలేజీ విద్యార్థిని షేక్ కైరున్‌కు పుస్తకాల కొనుగోలు నిమిత్తం రూ.5 వేలు మదర్ సేవా సమితి కోశాధికారి కోమటికుంట్ల బాబురావు ఆర్థిక సహాయంతో కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ఏబి సూపర్ స్పెషాలిటీ క్లినిక్ డాక్టర్ ఎన్ శివకృష్ణ చేతుల మీదుగా విద్యార్థినికి ఇచ్చారు. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ చదువులో చురుకుగా రాణిస్తూ ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న విద్యార్థినీ విద్యార్థులకు మదర్ సేవా సమితి అందిస్తున్న సేవ అభినందనీయమని, ఇటువంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరెన్నో నిర్వహించాలని కోరుతూ మదర్ సేవ సమితి సభ్యులకు అభినందించారు. ఈ కార్యక్రమంలో మదర్ సేవా సమితి అధ్యక్ష కార్యదర్శులు ఎస్ఎన్ రసూల్, పసుపులేటి అరుణోధర్, కనిగిరి నియోజకవర్గ బిసి సంక్షేమ సంఘం నాయకులు ఈర్ల విజయరామరాజు, కేతనబోయిన పెద్దన్న, చెరుకూరి చిన్న కాశయ్య, ఆర్ఎంపి డాక్టర్ డి చెంచులు, ఆర్యవైశ్య నాయకులు వాగిచర్ల వెంకటేశ్వర్లు, మదర్ సేవాసమితి కోశాధికారి కోమటిగుంట్ల బాబురావు, ఖాసీం, తదితరులు పాల్గొన్నారు.

## సిఐకి ఆత్మీయ వీడ్కోలు పలికిన ఎస్పీ ఏ ఆర్ దామోదర్







(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 31)

పోలీసు శాఖలో చేరి గత 41సంవత్సరాల కాలం పాటు విశేష సేవలు అందిస్తూ ఒంగోలులోని పోలీస్ ట్రైనింగ్ కాలేజీలో విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన సీఐ అద్దంకి వెంకటేశ్వర్లుకి బుధవారం పోలీస్ ట్రైనింగ్ కాలేజీలో నిర్వహించిన రిటైర్మెంట్ ఫంక్షన్‌కు ప్రకాశం జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై శాలువా, పుష్పగుచ్ఛాలతో సత్కరించి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పదవీ విరమణ ప్రతి ఒక ఉద్యోగికి తప్పదని, ఉద్యోగంలో ఉన్నపుడు చేసిన సేవలే ఉద్యోగానంతరం కూడా వ్యక్తి గుర్తుండేలా మంచి పేరు ప్రఖ్యాతలు తెస్తాయని, పోలీస్ ఉద్యోగ నిర్వహణలో ఎంతో నిబద్ధత, అంకితభావంతో పోలీస్ శాఖకు అందించిన సేవలను శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని, కానిస్టేబుల్‌గా చేరి సుదీర్ఘకాలం పాటు విధులు నిర్వహించి సీఐగా పదోన్నతి పొంది విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఇండియన్ పోలీస్ మెడల్ అందుకోవటం అభినందనీయమన్నారు. వారికి కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూనే వారి పిల్లలను కూడా ఉన్నతంగా తీర్చిదిద్దడంలోను ఎనలేని కృషి చేసారని అభినందించారు. పదవీ విరమణ అనంతరం ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, ఇకపై కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. భవిష్యత్తులో వారికి ఏ సహాయం కావాలన్నా పోలీస్ శాఖ ఎల్లవేళలా వారికి తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిటిసి ఇంచార్జి వైస్ ప్రిన్సిపాల్ డి లక్ష్మణ్ కుమార్, పిటిసి డిఎస్పీలు సురేష్ బాబు, జ్యోతి రాణి, సీఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ భౌతికకాయానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కుందూరు



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జులై 31)

రాచర్ల మండలం అనుములపల్లె గ్రామానికి చెందిన ఏఆర్ కానిస్టేబుల్, సర్పంచ్ సోదరుడు అయిన శిరిగిరి రవి ఒంగోలులో విధి నిర్వహణలో ఉండగా అకస్మాత్తుగా గుండెపోటుతో మంగళవారం మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ వైసిపి ఇంచార్జి కుందూరు నాగార్జున రెడ్డి బుధవారం అనుములపల్లె లోని వారి స్వగృహానికి వెళ్లి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేత

### క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుతాయి

### ఎమ్మెల్యే జూలకంటి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల, జులై 31)

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించేందుకు ఎంతగానో దోహదపడతాయని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. బుధవారం వెల్దుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాచర్ల పట్టణంలో నిర్వహించిన స్వర్గీయ జూలకంటి నాగిరెడ్డి మెమోరియల్ ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి సయ్యద్ అన్వర్ భాష ఆధ్వర్యంలో టోర్నమెంట్ నిర్వహించారు. మొదటి బహుమతి పల్నాడు ఓవర్సీస్ జట్టు రూ.1,33,318 నగదు బహుమతి గెలుచుకోగా రెండవ బహుమతి ఎస్ ఆర్ తండా జట్టు రూ.93,318లు, మూడవ బహుమతి పెద్దారెడ్డి జట్టు రూ.63,318లు, నాలుగవ బహుమతి నరేంద్ర 11 జట్టు రూ.33,318లు గెలుచుకున్నారు. ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ రాజుకు రూ.10 వేల నగదు తో పాటు బెస్ట్ బ్యాట్స్ మెన్ క్రింద ఇంగ్లీష్ విల్లో బ్యాటు అందజేశారు. బెస్ట్ బౌలర్ గా ఎన్నికైన కోటికి అడిడాస్ షూస్ అందజేశారు. విజేతలందరిని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో జూలకంటి అక్కిరెడ్డి సయ్యద్ అన్వర్ భాష జూలకంటి చిరంజీవి రెడ్డి పులుసు ప్రతాపరెడ్డి పంగులూరి పుల్లయ్య రామ టాకీస్ జానీ గోరంట్ల ధీరజ్ దొండపాటి శివనాగు గోరంట్ల శ్రీ వాత్సవ్ పార్టీ నాయకులు కార్యకర్తలు క్రీడాకారులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి

### మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్




(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 31)

ద్విచక్ర వాహనాలు నడిపే వారంతా విధిగా హెల్మెట్లు ధరించాలని మున్సిపాలిటీ చైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్, న్యాయవాది పాశం పిచ్చయ్య అన్నారు. బుధవారం కనిగిరి పట్టణంలోని నాజ్ సెంటర్ నందు మండల న్యాయ సేవాధికార సంస్థ, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో అసంఘటిత భవన నిర్మాణ కార్మికులకు హెల్మెట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాల మేరకు ఇకపై వాహనం నడిపే వారితో పాటు వారి వెనుక ఉన్నవారు కూడా హెల్మెట్ విధిగా ధరించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారిలో అధిక శాతం మంది యువత ఉన్నారని ఇది వారి తల్లిదండ్రులతో పాటు దేశానికి కూడా తీరని నష్టమని ఆయన అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు కనిగిరి మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్,జడ్జి కె.భరత్ చంద్ర నేతృత్వంలో కనిగిరి మండల సేవాధికార సంస్థ, బార్ అసోసియేషన్, పోలీస్ శాఖ, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ వాహదారులకు,బైక్ వెనుక కూర్చున్న వారికి ప్రభుత్వ కార్యాలయాల్లో,కళాశాల లోని విద్యార్థులకు, బైక్ రైడర్స్‌కు, ఆర్టీసీ సిబ్బందికి,గ్రామాలలోని ప్రజలకు, యువతకు నెల రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్లు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, జిఎస్అండ్జిడికె ఫౌండేషన్ చైర్మన్ గంధం శ్యామ్యూల్ గెర్షోమ్,జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్,ఎస్ ఈ ఐ ఎఫ్ సెల్ఫ్ డిఫెన్స్ రాష్ట్ర ఇంచార్జి రాజేష్,న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



# తోటపల్లి గూడూరు, పొదలకూరు మండలాల్లో మాజీ మంత్రి కాకాణి పర్యటన







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 31)

సర్వేపల్లి నియోజకవర్గం తోటపల్లి గూడూరు మండలం, ఈదూరు గ్రామంలో, పొదలకూరు మండల కేంద్రంలో పలు కార్యక్రమాలకు మాజీ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి హాజరయ్యారు. తోటపల్లి గూడూరు మండలం, ఈదూరు గ్రామానికి చెందిన వైకాపా నాయకులు రావూరు పద్మనాభ రెడ్డి అకాల మరణం చెందడంతో, ఆయన కర్మక్రతువులో పాల్గొని, కుటుంబ సభ్యులను మాజీ మంత్రి కాకాణి పరామర్శించారు. పొదలకూరు మండల కేంద్రంలోని టీచర్స్ కాలనీలో తన గురువు సిద్దయ్య మాస్టారు ఉత్తరక్రియల్లో పాల్గొని, మాస్టారుతో తన గత స్మృతులను, మధుర జ్ఞాపకాలను కుటుంబ సభ్యులు, బంధువుల మధ్య నెమరు వేసుకున్నారు కాకాణి. తాను ఎన్ని జన్మలెత్తినా, తాను ఈ స్థాయికి చేరడానికి కారకుడైన సిద్దయ్య మాస్టారు రుణం తీర్చుకోలేనిదని భావోద్వేగానికి కాకాణి గురయ్యారు. జన్మనిచ్చిన తల్లిదండ్రుల తర్వాత, తాను జీవితకాలం గుర్తుంచుకునే వ్యక్తి సిద్దయ్య మాస్టారు అంటూ, తన అభిమానాన్ని చాటుకున్నారు. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పర్యటనలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిల్ సమావేశం వాయిదా

### మున్సిపల్ చైర్మన్ పీఠం కోసం వైసీపీలో వర్గ పోరు

### మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి వైసీపీ కౌన్సిలర్లు గైర్హాజరు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 31)

పట్టణంలోనీ శ్రీరామ్ మున్సిపల్ సమావేశంలో సమావేశం ప్రతి నెల జరగవలసిన కౌన్సిల్ సమావేశం కొన్ని కారణాల వల్ల నిలిచిపోయింది. సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభం కావలసిన కౌన్సిల్ సమావేశానికి ఒక్క కౌన్సిలర్ మాత్రమే హాజరయ్యారు. 30 మంది వైకాపా కౌన్సిలర్లలో ఒకరు మాత్రమే హాజరు. హాజరుకాక పోవడంతో కోరం లేక సమావేశాన్ని మున్సిపల్ అధికారులు వాయిదా వేశారు. పట్టణంలోని ఓ ముఖ్య నేత సలహా మేరకే వైకాపా కౌన్సిలర్లు హాజరు కాలేదని పలువురు నేతలు చర్చించుకున్నారు.

# ఎల్ఐసీ పరిరక్షణ, ఏజెంట్ల సంక్షేమం కోసం దేశవ్యాప్త ఉద్యమం

## ఎల్ఐసీ ఏవోఐ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె రాజశేఖర్




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 31)

ఎల్ఐసి సంస్థని కాపాడుకోవడం కోసం, ఏజెంట్ల వృత్తిని నిలబెట్టడం కోసం ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా దేశవ్యాప్త ఉద్యమం నిర్వహిస్తుందని యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె రాజశేఖర్ అన్నారు. బుధవారం స్థానిక యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో "ఐఆర్డీఏఐ నూతన ప్రతిపాదనలు- ఎల్ఐసి ఏజెంట్ల పై ప్రభావం" అనే అంశంపై సెమినార్ జరిగింది. ఈ సెమినార్‌కి ముఖ్యఅతిథిగా హాజరైన రాజశేఖర్ మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థకు తలమానికంగా వున్న ఎల్ఐసి సంస్థను మోడీ మిత్రులైన అంబానీ, ఆదానీలకు కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. అందులో భాగంగా ఐఆర్డీఏఐ ద్వారా బీమా చట్టంలో అనేక మార్పులు తెచ్చేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. నూతన బీమా చట్టం పేరుతో ఎల్ఐసిపై నమ్మకంతో పెట్టుబడి పెట్టే కస్టమర్ల యొక్క ప్రయోజనాలకు భిన్నంగా నూతన ఇన్సూరెన్స్ విధానంలో మార్పులు తీసుకు రావాలని ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. బీమా సుగం, బీమా విస్తార్, బీమా వాహక్ అనే పద్ధతుల ద్వారా ఏజెంట్ల మనుగడకు కూడా ముప్పు తెచ్చే చర్యలను తీసుకుని వస్తుందని, దీనివల్ల పాలసీ దారులకు, సంస్థకు వారధిగా వున్న ఏజెంట్లకు ఉద్వాసన పలికేందుకు కుట్ర చేస్తుందన్నారు. ఈ కుట్రను భగ్నం చేయడానికి దేశవ్యాప్త ఉద్యమం చేపట్టి ఏజెంట్ల సత్తా కేంద్ర ప్రభుత్వానికి చూపిస్తామన్నారు.

పోరాటానికి ఏజెంట్లు అంతా సన్నద్ధంగా వుండాలని ఆయన పిలుపునిచ్చారు. యూనియన్ రాష్ట్ర నాయకులు కె.బాలచంద్రం మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యులకు వినతిపత్రాలు ఇవ్వడం, ఆగష్టు 9 న ధర్నా కార్యక్ర మాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.వెంకట్రావు, బ్రాంచి అధ్యక్షులు యం.వెంకటేశ్వర్లు, నాయకులు ఆర్ శ్రీనివాసరావు బీవీ రమణయ్య కె వెంకటేశ్వర్లు ఎన్ బసవయ్య టీ నాగేశ్వరరావు సిహెచ్ నరసింహారావు తిరుపతి నాయుడు, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే తాటిపర్తి



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జులై 31)

యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ బుధవారం నియోజకవర్గంలో పర్యటించి పలు వివాహ వేడుకలకు హాజరయ్యారు. పెద్దారవీడు మండలంలోని పుచ్చకాయల పల్లి గ్రామంలో జిల్లా ఎస్సీ సెల్ జాయింట్ సెక్రెటరీ పండి గురవయ్య సోదరులు శ్రీకాంత్ వంశి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం పెద్దారవీడు గ్రామంలో జగనన్న కాలనీకి తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతూ తెలుసుకున్నారు. ఎమ్మెల్యే స్పందించి బోర్ శాంక్షన్ చేపిస్తానని హామీ ఇచ్చారు. గుర్రం చాలా గ్రామంలో ఇటీవల కుటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూటమి నాయకులు వైసిపి కార్యకర్తలపై దాడులు జరిపిన ఘటనలో గాయపడిన వారిని పరామర్శించి జగనన్న రూ.50వేల చెక్కును అందజేశారు. కులాల చెరువు త్రిపురాంతకం మండలాలలో పలు వివాహ వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి, వజ్రాల ఆదిలక్ష్మి మారం రెడ్డి రామస్వామి రెడ్డి, మండల ఉపాధ్యక్షులు తోకల అవులయ్య, ఆదిరెడ్డి, కృష్ణారెడ్డి, మండల నాయకుడు సేనా రెడ్డి, సర్పంచులు అంగిరేకుల ఆదినారాయణ, నాగరాజు, రమేషు, శివకృష్ణారెడ్డి ఆదామ్, కో ఆప్షన్ నెంబర్ షేక్ బుజ్జి, వైస్ ఎంపీపీ వెంకటేశ్వరరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు దినేష్ నాయకులు కేశయ్య, ముత్యాలయ్య వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నేడు మంత్రి స్వామి పాకల గ్రామంలో పర్యటన

## పల్లెపాలెంలో పెన్షన్ పంపిణీ చేయనున్న మంత్రి స్వామి

(షణ్ముకవెలుగు, సింగరాయకొండ, జులై 31)



సింగరాయకొండ మండలం పాకల గ్రామపంచాయతీలో గురువారం ఉదయం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ శ్రీ డోలాబాల వీరాంజనేయ స్వామి గ్రామపంచాయతీ పరిధిలోని పల్లెపాలెం గ్రామంలో పర్యటిస్తున్నారు. మరి ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం శ్రీకారం చుట్టబోతున్నాడు. మంత్రి స్వామి ప్రధానంగా పల్లెపాలెం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున పెన్షన్ పంపిణీ నిర్వహించబోతున్నట్లు ఆ పార్టీ నాయకులు చెప్పుకుంటున్నారు. అయితే పెన్షన్ పంపిణీ కార్యక్రమం తర్వాత గ్రామంలో సమస్యలపై ప్రజల వద్ద నుంచి వినతి పత్రాలు అందుకొని ప్రజా సమస్యల పరిష్కరించే దిశగా సంబంధిత శాఖ అధికారులతో మంత్రి స్వామి ఆదేశాలు జారీ చేస్తారని పార్టీ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపారు. ఏది ఏమైనా గురువారం ఉదయం మంత్రి స్వామి పాకల పల్లెపాలెం గ్రామంలో పర్యటించబోతున్నట్లు పార్టీ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ జూనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పార్టీ క్యాడర్ ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని మంత్రి కార్యాలయం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# నేడు 99% పెన్షన్ల పంపిణీ పూర్తి చేయాలి

### మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 31)

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీని ఆగష్టు 1వ తేదీనే 99% పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ బుధవారం తెలిపారు. మార్కాపురం పట్టణం మండలంలోని అన్ని గ్రామాలు, సచివాలయాల పరిధిలో ఉన్న 6,173 మంది లబ్దిదారులకు సచివాలయం సిబ్బందితో నగదును పంపిణీ చేయించనున్నట్లు కమిషనర్ తెలిపారు.

# రోటరీ క్లబ్ అధ్యక్షుడిగా మాలె రంగారెడ్డి నియామకం



(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, జులై 31)

రోటరీ క్లబ్ సింగరాయకొండ ఆధ్వర్యంలో రోటరీ సభ్యులు స్థానిక కందుకూరు రోడ్డు కీర్తి మెడికల్ యజమాని డాక్టర్ కళ్యాణ్ ఆర్థిక సహకారంతో ఊళ్ళపాలెం పంచాయతీ పరిధిలో చలివేంద్రం దిబ్బ గిరిజన కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు అవసరమైన ప్లేట్లు, గ్లాసులు, ఇనుప అలమరను ఉచితంగా అందజేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రోటరీ క్లబ్ సింగరాయకొండ అధ్యక్షులు మాలె రంగారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ జీవితంలో బాల్యం ఎంతో విలువైందని, చిన్నారులకు చిన్నతనం నుండే ఉన్నత విలువలతో కూడిన అలవాట్లను పెంపొందింప చేయుటకు కృషి చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పనలో భాగంగా తమ వంతు సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ కోశాధికారి నాగ సూర్య వెంకట సుబ్బారావు, కార్యదర్శి పంతగాని వెంకటేశ్వర్లు, సభ్యులు డాక్టర్ కళ్యాణ్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రిజ్వానా, తమ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆగష్టు 31 వరకూ ఒంగోలు సబ్ డివిజన్ పరిధిలో 30 పోలీస్ యాక్ట్ అమలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 31)

శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఒంగోలు సబ్ డివిజన్ పరిధిలో జులై 31 నుంచి ఆగష్టు 31 వరకు 30 పోలీస్ యాక్టు అమల్లో ఉన్నందున్న ప్రజా సంఘాలు, యూనియన్లు, రాజకీయ పార్టీలు, సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు పోలీస్ ఉన్నతాధికారులు అనుమతి లేనిదే నిర్వహించరాదని, నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించిన ఎడల వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఒంగోలు డిఎస్పీ యం కిషోర్ బాబు ఒక ప్రకటనలో తెలియచేసారు.

# మానవత్వం చాటిన టంగుటూరు పోలీస్

### బాధితురాలికి రక్తదానం



(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జులై 31)

మానవ సేవ చేసేందుకు గొప్ప మనసు ఉంటే చాలు అదే మాధవ సేవ అని నిరూపించాడు టంగుటూరు పోలీస్ కానిస్టేబుల్. చంద్రశేఖర్ నిరంతరం సమాజ సేవలో పోలీస్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూనే సామాజిక బాధ్యతగా రక్తదానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పోలీస్ అంటే ఉన్నత భావన ప్రజలలో కలిగే విధంగా వ్యవహరించడం అభినందనలకు దారి తీసింది. ఒంగోలు సంతపేటలోని డాక్టర్ రాజమ్మ ఆసుపత్రిలో ఒక గర్భిణీ స్త్రీకి అత్యవసరంగా రక్తం అవసరమని తెలుసుకుని అదే గ్రూప్ రక్తం కలిగి ఉన్న టంగుటూరు పోలీస్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ స్పందించి వెంటనే ఆసుపత్రికి వెళ్లి బాధితురాలికి రక్త దానం చేశాడు. దీంతో ఆమె ప్రాణాన్ని కాపాడగలిగాడు.

# ఘనంగా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి**
**వేంకటేశ్వరస్వామి ఆలయంలో కోటి కుంకుమార్చన కార్యక్రమంలో ప్రత్యేక పూజలు**
**టీడీపీ నాయకులు, అభిమానులు అనిల్‌కు జన్మదిన శుభాకాంక్షలు**

















**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 31)**
టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ (పండు) జన్మదిన వేడుకలు పట్టణం, కుంచేపల్లి గ్రామంలో బుధవారం పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు, అభిమానులు నిర్వహించారు. తొలుత శ్రావణి ఎస్టేట్స్ నందు గల కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన స్వామి ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. అనంతరం పట్టణంలోని చిన్న బస్టాండ్ వద్ద గల ఆయన కార్యాలయంలో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష, నగర పంచాయతీ ఎస్సీ సెల్ అధ్యక్షులు జ్యోతి మల్లిఖార్జున, శివాలయం కమిటీ ఛైర్మన్ యక్కలి శేషగిరిరావు, కాలేషా, కాటూరి హరిప్రసాద్, కాటూరి శ్రీను, పరిటాల గిరి, చక్రి, రఫీ, ఇతర నాయకులు, కుంచేపల్లి గ్రామ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున అనిల్ కార్యాలయానికి చేరుకుని కేక్ కటింగ్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్వగృహం మార్కాపురంలో ఆయన ఇంటిలో వరికుంట్ల అనిల్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అనిల్‌కు తినిపించారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు ఆయన కుమారుడు కందుల విగ్నేష్‌రెడ్డి, కందుల రోహిత్‌రెడ్డిలు కూడా అనిల్‌కు కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాత్రి పట్టణంలోని శ్రావణి ఎస్టేట్స్ నందు గల కలియుగదైవం శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మహిళలచే నిర్వహిస్తున్న కోటి కుంకుమార్చనకు అనిల్ జన్మదినం పురస్కరించుకుని రూ. 25 వేల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బుధవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో అనిల్, సురేఖ దంపతులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## హాజీపురం చెరువు సంపదను అక్రమంగా తరలిస్తున్నారు





**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జులై 31)**
మండలంలోని హాజీపురం పెద్ద చెరువులో విలువైన కలపను అక్రమంగా ఆక్రమదారులు దొంగలిస్తున్నారని ఆక్రమ దారులపై చర్య తీసుకోవాలని సిపిఎం మండల నాయకులు బడుగు వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హాజీపురం చెరువులో ప్రోక్రైన్ పెట్టి గత పది రోజుల నుంచి లక్షల విలువ చేసే చిల్లకర్ర ను లారీల ద్వారా తరలించకపోయి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. చెరువు పరిశీలన చేసిన అనంతరం తహసీల్దార్ కె కిషోర్ కుమార్‌రెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ హాజీపురం చెరువు ఆసియా ఖండంలోనే అత్యంత పెద్ద చెరువుగా గుర్తింపు పొందిందని 1200 ఎకరాలు లోతట్టు విశాలమైన భూమి కలదని ఇందులో లక్షల విలువ చేసి కలప ఉందని, దీనిని గత పది రోజుల నుండి చెరువు కమిటీ రెవెన్యూ అధికారుల అనుమతి లేకుండానే అక్రమంగా తరలిస్తున్నారని, చెరువుకు ఇరువైపులా చెరువు కట్టపై రహదారి ఏర్పాటు చేసి ఈ చర్యలకు పూనుకున్నారని ఇది భవిష్యత్తులో చెరువు కట్ట బలహీనతకు దారి తీసే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు ఆక్రమ దారులపై తక్షణ చర్యలు తీసుకొని చెరువు లోని విలువైన సంపదను స్థానిక రైతులకు లేదా ప్రభుత్వం వేలంపాట ద్వారా ప్రభుత్వ ఖజానానకు వచ్చే విధంగా చర్యలు ఉండాలన్నారు . వేలం ద్వారా వచ్చే డబ్బులతో పంట కాలువలు చెరువు కట్ట అభివృద్ధి కట్టపై ఉన్న చెల చెట్ల తొలగింపు లాంటి చర్యలు తీసుకోవాలని కోరారు గతంలో వ్యవసాయ కూలీలు పూట గడవక చిల్లకర్ర కొట్టుకొని అమ్ముకొని కుటుంబాల గడుపుకుంటే అధికారులు గత పాలకులు అడ్డుకున్నారని మరి ఈరోజు అక్రమ దారులను ఎందుకు అడ్డుకోవడం లేదని ప్రశ్నించారు ప్రభుత్వం స్పందించకుంటే ఆయకట్టు దారులను సమీకరించి ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, సుబ్బారావు, సిపిఎం మండల శాఖ కార్యదర్శి కత్తి ఏబు, నాగ బ్రహ్మాచారి, లక్ష్మిరెడ్డి, ఆయకట్టుదారులు పాల్గొన్నారు.

# మద్యం సీసాలు ధ్వంసం







**(షణ్ముఖ వెలుగు, సంతనూతలపాడు, జులై 31)**
ఒంగోలు రూరల్ సర్కిల్ పరిధిలోని సంతనూతలపాడు, నాగులుప్పలపాడు, మద్దిపాడు పోలీస్ స్టేషన్ల పరిధిలో వివిధ వర్గాల ప్రజల నుండి పట్టుకున్న 32 మద్యం బాటిల్స్ కేసులకు సంబంధించి మద్యం సీసాలను ఎస్సీబీ సూపరింటెండెంట్ ఎస్. రవికుమార్, ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆయా స్టేషన్లో పరిధిలో వాటిని ధ్వంసం చేశారు. జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఎన్నికల అనంతరం పట్టుకున్న మద్యం బాటిళ్లను ధ్వంసం చేసి తగలబెట్టారు. సంతనూతలపాడు, మద్దిపాడు, నాగులుప్పలపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో ఆయా పట్టుబడిన మద్యం సీసాను ధ్వంసం చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ దేవకుమార్, మహేష్, బ్రహ్మనాయుడు, ఎస్ ఎన్ పాడు వీఆర్వో విజయలక్ష్మి, ఏఎస్ఐలు, వారి సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య మనసును తీవ్రంగా కలిచివేసింది

**రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి**
**ఘటనపై జిల్లా కలెక్టర్, ఎస్పీలతో మాట్లాడి పూర్తిస్థాయి విచారణకు ఆదేశించిన మంత్రి**

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 31)**
శ్రీకాకుళం జిల్లా నందిగాం అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య ఘటనపై రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి విచారం వ్యక్తం చేశారు. ఘటనపై శ్రీకాకుళం జిల్లా కలెక్టర్, ఎస్పీలతో మాట్లాడారు. వివరాలు అడిగి తెలుసుకుని ఘటనపై పూర్తి స్థాయి ధర్యాప్తు జరపాలని మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థిని ఆత్మహత్య ఘటన విచారకరమని, తన మనసును తీవ్రంగా కలిచివేసిందని అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలి తప్ప విద్యార్థులు మనోధైర్యాన్ని కోల్పోవద్దని, క్షణికావేశంలో ప్రాణాలు తీసుకుని బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని కుటుంబ సభ్యులకు మంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## వైభవంగా శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 31)**
బుధవారం ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం నెల్లూరు స్టోన్ హౌస్ పేటలో వెలసి ఉన్న శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో ఏపీ ఆర్యవైశ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సేగు షణ్ముఖరావు, చీఫ్ ఆర్గనైజర్ కోట గురుబ్రహ్మం, అర్బన్ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కొండా ప్రవీణ్ శంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భవనాసి సురేష్ బాబు, వీరి ఆధ్వర్యంలో శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థాన నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం అంగరంగ వైభవముగా జరిగింది. ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకున్నారు. అలాగే దేవస్థాన అర్చకులకు నెలకు వెయ్యి రూపాయల లెక్కన పెంచినట్లు మొదటగా అధ్యక్షుడు కోటా గురు బ్రహ్మం ప్రకటించడం జరిగింది. అలాగే గతంలో డోనర్లకు సరియైన గుర్తింపు ఇవ్వలేదని, ఒక నానుడి ఉన్నందు వల్ల ఆ విషయంలో కూడా భక్తులకు దాతలకు డోనర్లకు సరైన గుర్తింపు మా కమిటీ ఇస్తుందని ప్రమాణ స్వీకార అనంతరం తెలిపారు. కన్యకా పరమేశ్వరి దేవస్థానం కొత్త కమిటీ అధ్యక్షులుగా కోట గురు బ్రహ్మం, ఉపాధ్యక్షులుగా వేమూరి వెంకట ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా నిచ్చెన మెట్ల చిరంజీవి, జాయింట్ సెక్రటరీగా మునగా వెంకటేశ్వర్లు, కోశాధికారిగా ఉమ్మెన జనార్దన్ రావు, కార్యవర్గ సభ్యులుగా ఎంపీ ఆంజనేయులు, రాజా హాజరత్ బాబు, కొలిపాకుల సురేష్ బాబు, పోడమాల రమేష్ ,తన్నీరు కిషోర్ కుమార్, వాయుగుండ్ల బ్రహ్మయ్య, చాటకొండ వెంకటేశ్వర్లు, కారంశెట్టి ప్రవీణ్ కుమార్, పైడా కృష్ణప్రియ, పాబోలు సత్యనారాయణ, దుగ్గిశెట్టి అశోక్, కొత్త వెంకట సుబ్రహ్మణ్యం కమిటీ దాతలు, భక్తుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ప్రసాద వితరణ జరిగింది.

## పొదుపు వీఓఏ సాదేపల్లి సునీత నుంచి కాపాడాలి

**తోటపల్లి గూడూరు మండలం నరుకూరు మహిళల ఆవేదన**
**సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని కలిసి గోడు వెల్లబోసుకున్న పొదుపు మహిళలు**



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 31)**
పొదుపు వీఓఏ సాదేపల్లి సునీత నుంచి తమను కాపాడాలని తోటపల్లి గూడూరు మండలం నరుకూరు మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని కలిసి పొదుపు మహిళలు వారి గోడు వెళ్లబోసుకున్నారు. పొదుపు నిధులు దుర్వినియోగం చేసి ప్రశ్నిస్తే దుర్భాషలాడుతున్నారని ఫిర్యాదు చేశారు. సీసీ నుంచి ఏసీ వరకు అందరూ తన మనుషులేనని, అంతు చూస్తానని బెదిరిస్తున్నారని బాధితులు వాపోయారు. ఐదు పొదుపు గ్రూపులకు రూ.కోటి చొప్పున పరువు నష్టం దావా వేసి 9 మందికి కోర్టు నోటీసులు పంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏసీ శ్రీనివాసులతో పాటు సీసీ కూడా సునీతకే మద్దతుగా నిలిచి తమకు అన్యాయం చేస్తున్నారని మహిళలు వెల్లడించారు. వెంటనే ఎస్పీతో పాటు డీఆర్డీఏ పీడీ మాట్లాడి విచారణ జరిపి నరుకూరు పొదుపు మహిళలకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి సూచించారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com